# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

16 పేజీలో

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



*జనగామ టౌన్, ప్రభాతవార్త :*
విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, శాఖాపరమైన కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వైద్యులు, సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని పసరమడ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల చంపక్‌హిల్స్ మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 20, జూన్ 2024 16 పేజీలు


# లైంగిక దాడికి పాల్పడ్డ కాళేశ్వరం ఎస్సైపై వేటు






- మహిళా హెడ్ కానిస్టేబుల్‌పై ఎస్సై లైంగిక దాడి
- మరో ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లపై
- లైంగిక వేధింపులు..! గతంలోనూ లైంగిక ఆరోపణలపై కేసులు
- భూపాలపల్లి కోర్టు ఎదుట హాజరు పరిచిన పోలీసులు
- సర్వీస్ నుండి తొలగింపు
- ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్ I ఐజీ ఏవి రంగానాథ్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*
మహిళా పోలీస్ కానిస్టేబుల్‌పై లైంగిక దాడులకు పాల్పడి నందుకు గాను కాళేశ్వరం ఎస్సై ఐ.భవాని సేన్‌ను సర్వీస్ నుండి శాశ్వతంగా తొలగిస్తూ మల్టీ జోన్1 ఐజీ ఏవి రంగానాథ్ బుధ వారం ఉత్తర్వులు జారీ చేశారు. కాళేశ్వరం ఎస్ఐగా విధులు నిర్వ ర్తిస్తున్న పీవీ భవాని సేన్ లక్ష్మీ పంప్‌హౌజ్ వద్ద పాత కాళేశ్వరం పోలీస్ స్టేషన్ బిల్డింగ్ 2లో అంతస్తులో నివాసం ఉంటుండగా అదే అంతస్తులో కింది బిల్డింగ్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మహిళా హెడ్ కానిస్టేబుల్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ఈనెల

8పేజీలో





# హడలెత్తిస్తున్న అవిశ్వాసం

8 లో..

గ్రేటర్ వరంగల్ పురపాలకంకు తాకిన సెగ

- మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసానికి సిద్ధం
- కాంగ్రెస్ పార్టీలో చేరడంపై టీఆర్ఎస్ గుర్రు
- గులాబీ పార్టీ కార్పొరేటర్లతో పాటు బీజేపీ, కాంగ్రెస్ వ్యతిరేకులతో చర్చలు
- సుధారాణిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్
- కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని వినతి
- నేడు జీడబ్ల్యూఎంసీ సర్వసభ్య సమావేశం

రసవత్తరంగా వరంగల్ గ్రేటర్ రాజకీయం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*
రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పురపాలికల్లో అవిశ్వాసాలు జోరు పెరుగుతోంది. ఆయా పార్టీలకు పూర్తిస్థాయిలో సంఖ్యా బలం ఉండడం, చైర్మన్‌గా వ్యవహరిస్తున్న వారు ఇతర పార్టీలకు చెందిన వారు కావడంతో అవిశ్వాస తీర్మానానికి నోటీసులు అందజేస్తున్నారు. పదవీకాలం మరో ఏడాది మాత్రమే ఉన్నా.. పలువురు ప్రజాప్రతినిధులు తమ వంతం నెగ్గించుకోవాడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక చోట నోటీస్ అందిస్తే.. మరో చోట ముసలం నెలకొంటోంది. లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో అవిశ్వాసాల జోరు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే వరంగల్ గ్రేటర్‌లో



- ఉల్లి ధర ఘాటయే!
- ఆందోళన చెందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు

*పరకాల-ప్రభాతవార్త:*
నిత్యం నిత్యవసరాలు ఖరీదులు చేసుకునే కూలీలకు పని లేదు..దాంతో పెరిగిన కూరగాయల ధరలతో కొనలేని స్థితిలో

# కూరగాయులు కొండెక్కే..!

8లో



సామాన్య జనులు, కూలీలు అవస్థలు పడు తున్నారు. కూరగాయల ధరలు కూడా కొండెక్కాయి. పేదలు తినే టమాట ధర రూ.80కిలో, పచ్చిమిర్చి రూ.120కిలో పలకడంతో జనం కారంతో ఎల్లిపాయలు కలిపి తినే దుస్థితి నెలకొంది. ఉల్లిగడ్డల ధరలు రోజు రోజుకు తిరిగి పోతూనే ఉన్నది. దీంతో తిందామంటే తిండి

# నేడు స్వదేశానికి వస్తున్న ఎమ్మెల్యే దొంతి

16 పేజీలో



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి








# డ్రగ్స్ పై ఉక్కుపాదం క్షమించే ప్రసక్తే లేదు

## హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎవరిని ఉపేక్షించేది లేదని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం హుజురాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి శ్రీనివాస్ జీ హజరై మాట్లాడుతూ.... ప్రొఫెషనల్ కాలేజీస్ వృత్తి విద్యా కళాశాలలో ప్రతి విద్యార్థి కూడా ఉన్నత ఆశయాలు, ఉన్నత లక్ష్యాలు సత్ప్రవర్తనతో చేరుతాడని, తమ బంగారు భవిష్యత్తు మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటాడని, ఎన్నో కలలు కని కళాశాలలో విద్యను పూర్తి చేసి సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. కానీ కొంత మంది పిల్లలు చెడు స్నేహం వలన చెడు అలవాట్లకు బానిసలు అవుతారని, ఈ అలవాట్ల వలన వారు తమ మనసుపై నియంత్రణ కోల్పోతారని, ఆరోగ్యం పాడవుతుందని, ఆర్థికంగా ఎంతో బలహీనతకు లోనవుతారని అన్నారు. ఒక విద్యార్థి కళాశాలలో తమ స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్త వహించి మంచి స్నేహితులను ఎంచుకోవాలని, పొరపాట్లు చేయవద్దని అన్నారు. మొదటిసారి మత్తు మందులు, మత్తు పానీయాలు స్నేహితుల వలన అలవాటు అవుతాయని, వారు ఎంత బలవంతం పెట్టిన తీసుకోకుండా ఉంటే మంచిదని, వాటిని తీరస్కరిస్తే మీ స్నేహితులు మిమ్మల్ని మరోసారి అడగరని తెలిపారు. మత్తు పానీయాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీ సరిపోక డబ్బుకోసం మరికొన్ని చెడు అలవాట్లు నేర్చుకుంటారని అన్నారు. ఉదాహరణకు చైన్స్ నేచర్లందరూ ద్విచక్ర వాహనం కలిగిన టీనేజర్లే అని, దొంగతనం వలన డబ్బులు సంపాదిస్తారని, విలాసవంతమైన జీవితం గడుపుతారని అన్నారు. ఒకసారి పోలీసులకు పట్టుబడితే తల్లిదండ్రులు ఎంతో బాధపడతారని, వారి ఆశలు గల్లంతు అవుతాయని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులు ఈ చెడు అలవాట్లకు తొందరగా బానిస అవుతారని, విద్యార్థులు హాస్టల్ లో ఉండటం వలన తల్లిదండ్రులు విద్యార్థుల మీద నిఘా కోల్పోయి విద్యార్థులు చెప్పింది నమ్ముతారని అన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా మత్తు పానీయాలు దొరికాయని, కేవలం గంజాయి ఒకటి అందుబాటులో ఉంటుందని వివరించారు. విద్యార్థి మత్తు పానీయాలకు బానిస అయితే అతనికి కోర్టు ప్రకారం శిక్ష విధించి ఆ తర్వాత అతను మత్తు పానీయాలు మానేసే విధంగా అతనికి తగిన సహాయ సహకారాలు పోలీస్ శాఖ అందిస్తుందని, వారికి ప్రవర్తన మంచిగా ఉంటే ఉద్యోగం కూడా ఇప్పిస్తామని అన్నారు. ప్రారంభ దశలో మనం గుర్తించిన అతనిని అతి సులభంగా చెడు అలవాట్లు నుంచి దూరం చేయవచ్చునని అన్నారు. ఎక్కువగా డ్రగ్స్ కు బానిసైతే మనసు తమ ఆధీనం లేక పశు ప్రవర్తన చేయడం వలన జరుగుతాయని, సమాజంలో జరిగే భయంకరమైన సంఘటనలు డ్రగ్ సేవించే వారే నిందితులుగా ఉంటారని ఏసిపి శ్రీనివాస్ జీ విద్యార్థులను హెచ్చరించారు. హుజురాబాద్ సిఐ రమేష్ మాట్లాడుతూ.... మత్తు పానీయాలు కలిగి ఉన్న కూడా మత్తు పానీయాలు సేవించాలని ఇతరులను బలవంతం పెట్టిన ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం శిక్షార్హుడనే అని, మూడు నెలల వరకు బెయిల్ కూడా రాదని, సంవత్సరం వరకు పోలీస్ స్టేషన్లు తిరగవలసి వస్తుందని, ఉద్యోగం వచ్చినప్పుడు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకోవడం అసాధ్యమని అన్నారు. మంచి విద్యార్థులతో స్నేహం చేయడం వలన మంచి జరుగుతుందని అన్నారు. సభలో విద్యార్థులతో డ్రగ్స్ తీసుకోమనే ప్రమాణాన్ని చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ... ఒక విద్యార్థి జీవితాన్ని తమ స్నేహితులు మాత్రమే నిర్ధారించగలరని, నిర్ణయించగలరని, మంచి స్నేహం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆఫైర్స్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ యోగేష్ పుండలిక్, మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్, హుజురాబాద్ రూరల్ సిఐ పి. వెంకట్, జమ్మికుంట సిఐ వి. రవి, ఎస్ఐ లు లక్ష్మారెడ్డి, తిరుపతి, ఆరోగ్యం, కళాశాల యాంటి డ్రగ్స్ కమిటి సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



జమ్మికుంట, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం విద్యార్థులకు అండగా ఉండాలని, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడి అరికట్టుటకు ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై, పేపర్ లీకేజీ లపై సుప్రీం కోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నీట్ విషయంలో ప్రధాని మోడీ ఇంతవరకు స్పందించలేదని, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి నీట్ విద్యార్థులకు జరిగిన అన్యాయం పై మాట్లాడకపోవడం సరికాదని, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించేలా కేంద్రం పై ఒత్తిడి తేవాలని, లేని పక్షంలో వారిని రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలుగా స్కాలర్ షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఫీజుల విడుదల విషయంలో పూర్తిగా విఫలం అయ్యారని, దీంతో సర్టిఫికేట్ల కోసం వెళితే ఫీజ్ కడితేనే ఇస్తామని అనడంతో తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడి విచ్చలవిడిగా కొనసాగుతుందని, వాటిని అరికట్టాలని, అలాగే సంక్షేమ హాస్టళ్ళలో మౌళిక వసతులు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరావు వెంకటేష్, జిల్లా కోశాధికారి ఆలువాల విష్ణు, నాయకులు అనిల్ కుమార్, తౌకీర్, అనిల్ రెడ్డి, సాయి, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపు లైనుల పునరుద్ధరణకు మోక్షం లేదా

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ నుండి కన్నూరు గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా వెళ్తున్న తాగు నీటి సౌకర్యానికి సంబంధించిన పైపు లైన్ ద్వారా నీరు లీకేజ్ తో వృధా అవుతుంది. దీని ద్వారా పంట పొలాల యజమానులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి కొరకు ఏర్పాటు చేసిన పైపు లైనును సిబ్బంది సక్రమంగా ఉండేటట్లు చూసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ రైతుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులకు అనేక సార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు నడుచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపు లైనుల లింకుల లీకేజీలని పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు. అంతేకాక పొలాల్లో పంటలకు వేసిన రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు కలుషితమై నీరు పైపులలోకి వెళ్ళడం వలన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా వీలైనంతా తొందరగా పనులు చేయకపోతే అధికారులని నిర్బంధం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# గ్రామాల్లో యథేచ్ఛగా బెల్టు షాపులు

**-ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు**

**-అధికారులు చోద్యం చూస్తున్న వైనం**

**-అక్రమ వ్యాపారాలను నియంత్రించాలని ప్రజలు వేడుకోలు**

పరకాల-ప్రభాతవార్త: గ్రామాలలో యథేచ్ఛగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. గ్రామాలలోని మద్యం షాపుల నిర్వాహకుల వద్ద నుంచి నెలవారి మామూళ్లు అధికారులు తీసుకున్నట్లు సమాచారం. మండల పరిధిలోని పలు గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో మంచి నీళ్లకైనా కరువుందేమో కానీ, మద్యానికి మాత్రం కొదవ లేకుండా ఉంది. పరకాల మండల పరిధిలోని ప్రతి గ్రామంలో సుమారు 5 నుండి 10 బెల్టు షాపులో ప్రత్యక్షమవుతాయి. గ్రామాలలో అడుగడుగున బెల్టు షాపులు నెలకొనడంతో మద్యానికి బానిసలుగా మారిన మందుబాబులు, తెల్లవారు జామున నాలుగు గంటలకే మద్యం దుకాణాల తలుపులు తడుతున్నారు. మరికొన్ని గ్రామాలలో వేళ్ళపాల లేకుండా అర్ధరాత్రులు సైతం ఆవారాగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపి స్తున్నారు. మందుకు బానిసలుగా మారిన వారు ఆయా గ్రామాలలోని పలు కుటుంబాలకు నిద్ర భంగం చేస్తూ, విచ్చలవిడిగా మద్యం సేవించి బాహటంగా గ్రామాల్లో సంచరిస్తు న్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో పల్లెల్లో భయందోళన కలిగించే వాతావరణానికి తెర లేపుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా షాపుల నిర్వాహకులు బాటిల్‌కు ఎమ్మార్పీ రేట్ కంటే 10 నుండి 30 రూపాయల వరకు అదనంగా తీసుకుంటున్నారని సమాచారం. దాంతో అక్ర మంగా మద్యం దుకాణాలు నడపడంలో నిర్వాహకులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ విషయంపై పలు మార్లు సంబంధిత శాఖ అధికారులకు వెల్లడించిన ఎలాంటి ఫలితం కని పించడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. అక్రమ మద్యం మహ మ్మరితో పల్లెల్లో నిరంతరం జరుగుతున్న ఘర్షణలతో, ఇళ్లల్లో మహిళలు పడు తున్న ఇబ్బందులు ఇంత అంత కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని బెల్టుషాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాజు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి అంనతరం అతిథులు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల యువకులకు సృజనాత్మకత సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్ గాంధీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డబ్బా శంకర్, ఒల్లాల రమేష్, ఏనుగు కోటేశ్వర్, పచునూరి కరుణాకర్, కిషోర్, మైనార్టీ నాయకులు తకిల్ పాషా, ముల్కనూర్ యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడికందుల రాజు, వల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ వేడుకలలో భాగంగా కార్యకర్తలకు బాటసారులకు స్వీట్లు, పండ్లు పంచారు. అనంతరం పాఠశాలకు వెళ్లి పరీక్ష ప్యాడ్లతో పాటు బనానా స్వీట్లు పంచి రాహుల్ గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతాజి తంగళ్ళపల్లి రమేష్, గోలి రాజేశ్వరరావు, సూరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సహకరించాలి

*గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త*

జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సహకరించాలని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున విజ్ఞప్తి చేసారు. ప్రపంచ సికిల్‌సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పిహెచ్‌సి ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో వైద్యాధికారిణి మాట్లాడారు. నవజాత శిశువుల నుండి 40 సంవత్సరాల వయసు వరకు గల వారు ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. రక్త పరీక్షల ద్వారా రక్తహీనతతో భాధపడే వారిని గుర్తించి తగిన వైద్యం అందించే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా ఈనెల 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పిల్లలందరికి ఆరోజు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో అల్బెండాజోల్ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు పిల్లల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వైద్య సిబ్బందికి



సహకరించాలని కోరారు. సికిల్‌సెల్, నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాలలో సిబ్బంది భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అవగాహన కలిగించారు. సమావేశంలో సిహెచ్ఓ సీతమ్మ, హెచ్ఇఒ లోక్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ జన్మదిన వేడుకలు

*గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త*

ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గూడూరు మండలంలో నిర్వహించారు. ఈమేరకు పార్టీ మండల, బ్లాక్‌శాఖల ఆధ్వర్యంలో ఈ వేడుకలను వేరువేరుగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పట్టణంలోని సనాతన శివాలయానికి వెళ్లి రాహుల్‌గాంధీ పేర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి, కన్నబోయిన వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి



రోగులకు పండ్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎఐకెఎంఎస్ జనరల్ కౌన్సిల్‌కు తరలిరావాలి

*గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త*



ఈనెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిలభారత రైతుకూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు గజ్జి లింగన్న విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గూడూరులో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో జిల్లా జనరల్ కౌన్సిల్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నను పట్టించుకునే పరిస్థితిలో నేటి పాలకులు లేరని ఆరోపించారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందజేయడంతో విఫలమవుతున్నారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేకపోతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎఐకెఎంఎస్ నాయకులు కొట్టెం అచ్చన్న, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీశైలం, జోగ వీరస్వామి, అడ్డూరి వెంకన్న, కొట్టం వజ్జయ్య, కాడబోయిన నర్సయ్య, యాకుబ్ పాల్గొన్నారు.

# 21న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు రాక

## మండలంలో రెండు గురుకులాల సందర్శన

*గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త*



జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ ఈనెల 20 నుండి రెండు రోజులు మానుకోట జిల్లాలో పర్యటించనున్నారు. ఈమేరకు ఎస్టీ కమీషన్ అధికారులు పర్యటన షెడ్యూలు విడుదల చేసారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 21న ఉదయం గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకులం, బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల గురుకులాలను హుసేన్‌నాయక్ సందర్శించనున్నారు. ఈనెల 20న జిల్లా కేంద్రానికి చేరుకోనున్న హుసేన్‌నాయక్ ఆరోజు ఉదయం 11 గంటల నుండి వివిధ కార్యాలయాలను సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశం కానున్నారు. అదేరోజు సాయంత్రం గూడూరు మండలానికి చేరుకొని ఆరోజు రాత్రి మచ్చర్ల గ్రామంలోని తన నివాసంలో బసచేయనున్నట్లు తెలిసింది. తెల్లవారి మండలంలోని గురుకులాలను సందర్శించనున్నారు. జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిగా భాధ్యతలు చేపట్టిన తర్వాత హుసేన్‌నాయక్ తన స్వంత మండలమైన గూడూరు మండలంలో ఈనెల 21న తొలిసారి అధికారిక పర్యటన చేయనుండడంతో ఆయన మిత్రులు, సన్నిహితులు ఆయనకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి

*పరకాల, జూన్ 19, ప్రభాతవార్త*

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని బిజెపి పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 40వేలకు పైగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని అందులో 59 లక్షలపైన విద్యార్థులు చదువుతున్నారని, అలాగే అదనంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇతర వృత్తి విద్య కళాశాలల్లో ప్రభుత్వ, ప్రైవేట్, యూనివర్శిటీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల విషయంలో అతి కీలకంగా వ్యవహరించే విద్యాశాఖకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను వసూలు చేయడమే కాక పుస్తకాలు బట్టలు, వివిధ స్టేషనరీ వస్తువులు అధిక రేట్లకు అమ్మడం అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్మాణం, క్రీడలు ఆడుకోడానికి సరైన గ్రౌండ్ లేకపోవడం ఫిట్నెస్ లేని బస్సులను అనుమతించడం వంటి వాటిపైన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**గూడూరు వార్త**
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పంట రుణాల పంపిణీపై విచారణ జరపాలి

*గూడూరు, జూన్ 19, ప్రభాతవార్త*

గూడూరు యూనియన్ బ్యాంక్ ద్వారా మంజూరు చేస్తున్న పంట రుణాల పంపిణీపై బ్యాంకు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఎస్టీవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ కోరారు. ఈమేరకు ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్‌కు బుధవారం వినతిపత్రం అందజేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పంట రుణాలు, 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో మార్టగేజ్ రుణాలు ఇస్తున్నారని వినతిపత్రంలో ఆరోపించినట్లు తెలిపారు. బ్యాంకులో జరుగుతున్న ఈ వ్యవహారాలకు సంబంధించి సమాచారం కొరకు గతనెల 27న బ్యాంకు మేనేజర్‌కు ధరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఈ విషయాన్ని తమ వినతిపత్రం ద్వారా రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తమ విజ్ఞప్తికి స్పందించి వెంటనే బ్యాంకు అధికారులు పంట రుణాల పంపిణీపై విచారణ జరిపించాలని రామన్ననాయక్ కోరారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*పరకాల, జూన్ 19, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో అలుముకున్న చీకట్లను చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్యుడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ జోడో యాత్ర ఆర్థిక సమస్యలు, సామాజిక అసమానతలు తొలగాలని న్యాయ్ యాత్ర లాంటి చారిత్రాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించి దేశ ప్రజలను ఒకటి చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు. యువ నాయకుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4000 కిలోమీటర్లు పాదయాత్ర నడిపిన నాయకుడు రాహుల్ గాంధీ అని బెజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీకి చుక్కలు చూపించి కాంగ్రెస్ పార్టీకి జలసత్వాలు అందించారన్నారు. బిజెపి ప్రభుత్వం నితీష్ కుమార్, చంద్రబాబు నాయుడు మద్దతు ఇవ్వకుంటే బిజెపి ప్రభుత్వం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, పంచగిరి జయమ్మ, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి, నాయకులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**14వ వార్డులో..**

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలోని 14వ వార్డులో ఘనంగా నిర్వహించారు. మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడని పేర్కొన్నారు. అన్ని అసమానతలతో పోరాడటం రాహుల్ గాంధీ వ్యక్తిత్వమని అన్నారు. అణగారిన వర్గాల పక్షాన నిలబడాలన్నదే ఆయన లక్ష్యం అన్నారు. రేపటి కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కొక్కిరాల తిరుపతి రావు, కొక్కిరాల స్వాతి, మహమ్మద్ హమీనా, మహమ్మద్ నబీ, అంజుమా రబ్బాని, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ...**

యూత్ కాంగ్రెస్ పరకాల పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాల కుటుంబంలో జన్మించిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జోడో యాత్ర చేసి పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలను తెలుసుకొని వారి కోసం పోరాటం చేసిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్, జిల్లా నాయకుడు అల్లం శ్రీరామ్ కుమార్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రాంప్రసాద్, పట్టణ కార్యదర్శి బాసని సుమన్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, సాయి కృష్ణ, రమేష్, ఆరిఫ్ పాషా, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో కేజీవీబీ పాఠశాల భవనం

**-బిక్కు బిక్కుమంటూ భయాందోళనలో విద్యార్థినీలు**

**-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం-విద్యార్థినీలకు శాపం**

**-ముందే మేల్కోకపోతే ప్రాణ నష్టం తప్పదు**

**-మరమ్మత్తులపై నిర్లక్ష్యపు నీడలు**

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం విద్యార్థినీల ప్రాణాలు తీసే ప్రయత్నాలుగా మారాయి. బేస్‌మెంట్ నుండి మొదలుకొని, స్లాబ్ నిర్మాణాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. పాఠశాలలో చేరిన విద్యార్థినిలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ప్రాణ నష్టం జరుగుతుందని విద్యార్థినీల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో చేరే విద్యార్థులు కడు పేదరికం ఉన్న కుటుంబాలకు చెందినవారు. విద్యాబుద్ధులు నేర్చుకుంటే పేదరికం నుండి తమ పిల్లలను కాపాడుకోవాలని సంకల్పంతో విద్యార్థినీలను పాఠశాలలో చేర్పించారు. తమ పిల్లల ప్రాణాల మీదికొచ్చే చదువులు తమకు వద్దనే ధోరణిలో ఉన్నారు. వివరాల్లోకి వెళితే డ్రాప్ అవుట్ విద్యార్థినిలను చదువు వైపు మరలించి, రెగ్యులర్ విద్యను అభ్యసించేలా ప్రయత్నం చేయడంలో భాగంగా అప్పటి ప్రభుత్వం రాజీవ్ విద్యా మిషన్ ద్వారా కస్తూర్బా గాంధీ పాఠశాలలను ప్రారంభించింది. పాఠశాల భవన నిర్మాణం కోసం రూ. 1.25 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇట్టి నిధులతో అప్పటి ప్రభుత్వ చీఫ్ విప్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భవన నిర్మాణ కోసం ఫిబ్రవరి 11 2024 న లాంచనంగా శంకుస్థాపన చేశారు. టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న గుత్తేదారు. పాఠశాల భవన నిర్మాణం పనుల్లో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణాలు పూర్తి చేశారనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. భవన నిర్మాణానికి బేస్‌మెంట్



తో పాటు 19 గదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని దర్శన మిస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన తరగతి గదుల్లో, డార్మెటిల్లో విద్యార్థినిలు బిక్కుబిక్కుమంటూ కాలం ఎల్లదీస్తున్నారు. పాఠశాల భవన నిర్మాణాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం తో విద్యార్థినీల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువులు తమ పిల్లల ప్రాణాల కంటే ఎక్కువ ఏమీ కాదని బాహాటంగా చెబుతున్నారు. చదువులు తమ పిల్లల ప్రాణాల కంటే ఎక్కువ ఏమీ కాదని బాహాటంగా చెబుతున్నారు. కళాశాల నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. పాఠశాల భవన నిర్మాణం శిథిలావస్థలో ఉండగా, కళాశాల భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడం విశేషం.అయితే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల మరమ్మత్తు కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ. 20 లక్షల నిధులను మంజూరు చేశారని, పనుల కోసం ఎవరు ముందుకు రావడం లేదని స్పెషల్ ఆఫీసర్ సునీత తెలుపడం కోసమెరుపు.

# విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు చేపట్టాలి

**-జెడ్పి సీఈవో విజయలక్ష్మి**

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త*

రానున్న వర్షాకాలంలో సంభవించే విపత్తులను ఎదుర్కోవడానికి ముదస్తు చర్యలు చేపట్టాలని అధికారులను, పంచాయితీ కార్యదర్శులను జెడ్పి సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ అధ్యక్షతన బుధవారం ఫ్లడ్ అండ్ సీజనల్ డిసీజెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పిసీఈవో, తాహసిల్దార్ ఎండి ఖాజా మొహియుద్దీన్, జెడ్పిటిసి గొర్రె సాగర్, ఎస్ఐ శ్రావన్ కుమార్‌లు హాజరై మాట్లాడారు.గత ఎడాది కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా అనేక చెరువులు, కుంటలు తెగిపోయాయని, వీటి పర్యవసరంగా పంటలు నీటిపాలై తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు ముందస్తు చర్యలు చేపట్టాలనీ కోరారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ముప్పు వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు గ్రామాలను, చలి వాగు, మానేరు వాగు, మోరంచ వాగుల సమీపంలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. లో లెవెల్



వంతెనలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రవాహాలను బట్టి హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి అందులో నివాసం ఉండకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. చెరువులను సందర్శించి, ప్రమాదాలను ముందే పసిగట్టాలని అన్నారు. సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి మరమ్మత్తు చర్యలు చేపట్టాలని కోరారు. పశువులను పిడుగుపాటు నుండి రక్షించుకోవడం కోసం చెట్లకింద ఉండకుండా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రధానంగా చేపల కోసం మత్స్యకారులు వలుగుల వద్ద జాలీలు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఉండే జెసిపి, ట్రాక్టర్ యజమానుల పేర్లు, వారి సెల్ నెంబర్లు సేకరించాలని తెలిపారు. అలాగే గజ ఈతగాల్ల సమాచారం సైతం తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా గ్రామాలలో సీజనల్ వ్యాధులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యాంకులను శుభ్రపరచడం, సైడ్ కాలువలను తీయడం, బ్లీచింగ్ పౌడర్, సున్నం అందుబాటులో ఉంచుకొని, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలని సూచించారు. ప్రతి సబ్ సెంటర్లో సరిపైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రేషన్ షాపుల వద్ద నిత్యవసర సరుకులు అందుబాటులో ఉండేలా చూసుకవాలని అన్నారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలను గుర్తించి, ప్రసవ సమయానికి ముందే ఆసుపత్రులకు తరలించాలని తెలిపారు. విద్యుత్తు సరఫరా విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాలిపోయిన తీగలను లాగించాలని, ఇనుప స్తంభాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తొలగించాలని చెప్పారు. గ్రామాలను యూనిటీగా తీసుకొని, హ్యాబిటేషన్ వైజ్ గా కమిటీల ను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్థాయిలో వేసిన కమిటీల వివరాలను మండల కార్యాలయానికి అందించాలని, అదే వివరాలను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ఉండేందుకు గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఏలాంటి నష్టం జరుగకుండా చూడాలని కోరారు. ఇందుకోసం మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల, సహకారం తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎంపిఓ రామకృష్ణ, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుతో లాభాల పంట

**-మహాదేవపూర్ ఏడిఏ శ్రీనివాస్ రాజు**

*మల్హర్‌రావు, జూన్ 19, ప్రభాతవార్త*



మండలంలోని నాచారం అన్సన్‌పల్లి గ్రామాలలో మహాదేవపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస రాజు క్షేత్రస్థాయిలో పత్తి చేనులను బుధవారం పరిశీలించాడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ విత్తనం మొలక వచ్చే వర్షపాతం నమోదు అయినందున, త్వరగా ప్రతి విత్తనాలు విత్తుకోవాలని సూచించారు.ప్రత్తిని అధిక సాంద్రత పద్ధతిలో విత్తుకోవడం వలన మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి మునజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనీషా, రైతులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనేది వంశపరమైన రుగ్మత...

**-రేగొండ వైద్యాధికారి డాక్టర్ హిమబిందు**

*రేగొండ, జూన్ 19, ప్రభాతవార్త*



సెల్ అనేది వంశపరమైన రుగ్మత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమ బిందు తెలిపారు. నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంజెపి బాలుర గురుకల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అంటే ఏమిటి అనేది వివరంగా విద్యార్థులకు తెలిపారు. వ్యాధి లక్షణాలు గురించి చికిత్స విధానం గురించి తెలియజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, సిహెచ్ ఓ లింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రామారావు, ఏఎన్ఎం యాదలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్, ఆశా వర్కర్ హసీనా బేగం, స్టాఫ్ నర్స్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం వంతెనకు మరమ్మత్తులు చేపట్టాలి

**-అధికారులతో కలిసి వంతెనను పరిశీలించిన దండు రమేష్**

**-మంత్రి వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్**

*మల్హర్‌రావు, జూన్ 19, ప్రభాతవార్త*

మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో గల డబ్బగట్టు సమీపంలోని ఆరెవాగు వంతెనను బుధవారం ఆర్ అండ్ బి ఏఈ అవినాష్ తో కలిసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు కొక్కు ప్రవీణ్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్ వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా దండు రమేష్ మాట్లాడుతూ వంతెన పై నుండి నిత్యం భారీ వాహనాలైన ఇసుక, బొగ్గు రవాణాతో గుంతలు పడి ఇనుప సువ్వలు తేలి బ్రిడ్జి కూలిపోయే స్థితికి చేరుకుందని గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పట్టించుకోలేదని విమర్శించారు. అదేవిధంగా మంత్రి వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ వంతెన మరమ్మత్తు పనులను వెంటనే యుద్ధ ప్రాతిపదికన చేయాలని ఆర్ అండ్ బి అధికారులను, మరియు జెన్‌కో అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దం క్రాంతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రూపేష్ రావు, మురళి, ఏఎంఆర్ సిపిఆర్ఓ మల్లేష్ మరియు మూర్తి, సేఫ్టీ ఇంజనీర్ పాల్గొన్నారు.

# నిజామాబాద్ రూట్ డీలక్స్ బస్సులకు పెరిగిన ప్రజాదరణ

ప్రభాతవార్త-బాలసముద్రం: ఇటీవల ఆర్టీసీలో మహాలక్ష్మీ పథకం అమలు చేయడంతో నిజామాబాద్ రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులకు రద్దీ పెరిగి బస్సులలో నిలబడే స్థలం కూడా లేకపోవడాన్ని గమనించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్ 1 డిపో నుండి నిజామాబాద్‌కు ఆరు డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టారు.దాని పర్యవసానంగా వరంగల్ నుండి నిజామాబాద్ రూట్ ప్రయాణికులు డీలక్స్ బస్సుల్లో ఎక్కి ప్రయాణం చేయడంతో ఎక్స్‌ప్రెస్ బస్సులలో రద్దీ తగ్గి డీలక్స్ బస్సుల్లో ప్రయాణికులు ప్రయాణించడతో వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.వరంగల్ నుండి నిజామాబాద్ రూట్ ప్రయాణికులు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేయాలంటూ ప్రభాతవార్తకు తెలిపారు.ఈ డీలక్స్ బస్సులకు ప్రజాదరణ పెరిగి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తుండడంతో డీలక్స్ బస్సుల ఆదాయం వరంగల్ 1 డిపోకు మరింత పెరిగిందని డిపో మేనేజర్ ప్రభాతవార్తకు తెలియజేశారు.ఈ డీలక్స్ బస్సులు నడిచే సమయాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రతిరోజు వరంగల్ నుండి హనుమకొండ కరీంనగర్ మీదుగా



నిజామాబాద్‌కు నడుస్తాయని వరంగల్ నుండి ఉదయం 5.45, 6.30, 7.15, 7.45, 8.15, 8.45 తిరుగు ప్రయాణంలో నిజామాబాద్ నుండి ఇవే బస్సులు కరీంనగర్ హనుమకొండ మీదుగా వరంగల్‌కు నడుస్తాయని నిజామాబాద్ నుండి మధ్యాహ్నం 01.00, 01.45, 2.30, 3.00, 03.30, 04.00 సమయాలలో నడుస్తాయని డిపో మేనేజర్ తెలియజేశారు.ప్రజలు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక డీలక్స్ బస్సులను ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించి ఆదరించాలని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.అలాగే డీలక్స్ బస్సుల్లో జూన్ 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు శుభవార్తగా ప్రతి 15 రోజులకు ఒక్క లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు తమ టికెట్టుపై పేరు అడ్రస్ సెల్ నెంబర్ రాసి డీలక్స్ బస్సుల్లో వేయవలసిందిగా కోరారు.ఒకటో తారీఖున డ్రా తీసి డ్రాలో వచ్చిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని తెలియజేశారు.అలాగే 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు 16వ తేదీన డ్రా తీయబడుతుందని డ్రాలో గెలుపొందిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఈ డీలక్స్ బస్సులలో మహిళా ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించి ప్రతి 15 రోజులకు ఒకసారి తీసే లక్కీ డ్రాలో బహుమతులు గెలుపొందాలని కోరారు.ఇలా జూన్ 16 నుండి సెప్టెంబర్ 30 వరకు 15 రోజులకు లక్కీ డ్రా తీసి ముగ్గురు ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.




## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

పర్వతగిరి, జూన్ 19, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసుం రామ్ చందర్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మన ప్రియతమ నాయకుడు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు పర్వతగిరి మండల కార్యాలయం నందు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా,మణిపూర్ నుండి బొంబాయి వరకు భారత్ జూడో పాదయాత్ర ద్వారా నిజాన్ని నిర్భయంగా చెబుతూ కుల మత ప్రాంత విద్వేష రాజకీయాల ద్వారా విడిపోయి ఉన్న దేశ ప్రజలను ఐక్యం చేస్తూ,ఆకలితో ఉన్న పేదవాడికి బతుకుపై భరోసానిస్తూ పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచడానికి భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తున్న నేత రాహుల్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, దారం పూర్ణచందర్, సతీష్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువారావు, నిరంజన్, నరసయ్య, వీరస్వామి, అజయ్, వీరస్వామి, అశోక్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కుల జనగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### -బిఎల్ఎఫ్ వరంగల్

### పార్లమెంట్ కన్వీనర్ నర్ర ప్రతాప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: సామాజిక తరగతులకు సంపదలో చట్టసభల్లో సమాన వాటా తక్షాలంటే తక్షణమే జన గణన చేపట్టి జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వీరస్వామి, బిఎల్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు.బుధవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల జన గణన,బీసీ రిజర్వేషన్లు,స్థానిక ఎన్నికలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నాగేష్ అధ్యక్షతన వరంగల్‌లోని ఒంకార్ భవన్‌లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా ఇచ్చేసిన వారు మాట్లాడుతూ నాటికి 93శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చట్టసభలలో సంపదలో సమాన వాటా దక్కకుండా అగ్రవర్ణ కుల పాలకులు,కుట్రలు చేస్తున్నారని ఈ క్రమంలో కుల జనగణన చేపట్టకుండా కుంటి సాకులతో దాటవేస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగా రాష్ట్రం ఏర్పడితే సామాజిక న్యాయం దక్కుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆశించారని కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా గత పాలకుల పాలన కొనసాగించారని ప్రస్తుతం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా ఇచ్చిన హామీ ప్రకారం జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ క్రమంలో రాష్ట్రంలో సామాజిక రాజ్యాధికార సాధనై అన్ని వర్గాలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలను నిర్మించేందుకు బిఎల్ఎఫ్ పాటుపడుతుందని తెలిపారు.అలాగే మతం ప్రాంతాల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకునే మనువాద పాలకుల గుట్టు రట్టు చేసేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు కృషి చేయాలని కోరారు.జనగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచాలని క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అందులో భాగంగా ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్ సోమ రామమూర్తి, డిబిఎఫ్ ఉపాధ్యక్షుడు చంచు రాజేందర్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, పూలే సామాజిక న్యాయవేదిక కేడల ప్రసాద్, ఏఐఎఫ్‌డివై రాష్ట్ర అధ్యక్షుడు కుర్ర రాజిరెడ్డి, డిబిఎస్ రాష్ట్ర కన్వీనర్ దూడల సాంబయ్య, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం కోఆర్డినేటర్ డి.శంకర్, లింగం పూజారి, హరిప్రసాద్, యూపిఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, చాపర్తి కుమార్, గాద్దె వివిధ ప్రజా సంఘాల నాయకులు పెంచాల రాజు, పటేల్, సాదుల పూర్ణచందర్, ఎగ్గేని మల్లికార్జున్, అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, జటబోయిన నర్సయ్య, పరిమళ గోవర్ధన్ రాజు, నలిగంటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తరుపున పోరాడండి

### -మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ

### హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- బాలసముద్రం: వరదలు, త్రాగునీటి సరఫరా సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి నగరాభివృద్ధికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరి అయ్యేలా ప్రజల తరుపున పోరాడాలని మాజీ చీఫ్‌విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో బుధవారం రోజున సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదలు, త్రాగునీటి సరఫరా సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లండి, నగరాభివృద్ధికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరి చేసేలా ఒత్తిడి చేయాలని నేడు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షమేనని, ప్రజల తరుపున పోరాడుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తయ్యేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. నాలా, డ్రైనేజీ, పూడికతీతలు, పారిశుద్ధ్య నిర్వహణపై సమగ్ర చర్చ జరిగేలా చూడాలని, డివిజన్లో అత్యవసర పనులకు నిధులు కేటాయించేలా డిమాండ్ చేయాలని బడ్జెట్ కూర్పుపై విస్తృతంగా చర్చించాలని దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మారుపల్లి రవి, ఇండ్ల నాగేశ్వరరావు, బస్వరాజు శిరీష, రాజు, అశోక్, యాదవ్, మనీషా, శివకుమార్, బాబు, మనోహర్, సువర్ణ, సురేష్, దివ్యరాణి, రాజు, నాయక్, రవి,నాయక్, మధుసూదన్, కిరణ్, నర్సింగరావు, కుమారస్వామి, లోహిత రాజు, రాధికారెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్వరూపారాణి, రెడ్డి, పద్మ, రంజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి

### -డీఎస్సీ సన్నద్ధతకు మూడునెల్ల గడువు ఇవ్వాలి

ప్రభాతవార్త- సుబేదారి: ఇటీవల జరిగిన టెట్ పరీక్షల్లో ఉత్తర్ణులై డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల ప్రిపరేషన్ గడువు ఇవ్వాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ నోటిఫికేషన్ విడుదల కాగా అభ్యర్థులు పూర్తి సమయం దాని ప్రిపరేషన్‌కే కేటాయించాలని, జులైలో నిర్వహించే డీఎస్సీ పరీక్ష సిలబస్‌ను చదివేందుకు వారికి సమయం లేదన్నారు. డీఎస్సీలో టెట్ మార్కులకు వెయిటేజీ ఉన్నది కావున వారు టెట్ పరీక్షకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యారు. అలాగే డీఎస్సీ టెట్ సిలబస్‌లు వేర్వేరుగా ఉన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అభ్యర్థులకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇన్ని రోజులు టెట్ పరీక్షకు సన్నద్ధమైన విద్యార్థులు ఈ స్వల్ప కాలంలో డీఎస్సీ సిలబస్‌ను పూర్తి చేయలేరని దీంతో వారిపై ఒత్తిడి పెరిగి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోవడంతో పాటు మానసిక ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ అంశాలన్నింటిని ప్రభుత్వం పరిగణలోకి



తీసుకొని డీఎస్సీ నిర్వహణ తేదీలను జులై 17 నుంచి కాకుండా అక్టోబర్‌లో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్సీ అభ్యర్థులను ఒత్తిడికి గురి చేయకుండా మానవతా దృక్పథంతో ప్రభుత్వం నిర్ణయం తీసు కోవాలని, అదేవిధంగా ఈ మధ్య కాలంలో బదిలీలు, పదోన్న తలలో ఖాళీ అయిన పోస్టులను ప్రస్తు తం నోటిఫికేషన్‌కు కలిపి మొత్తం 25వేల మెగా డీఎస్సీ ప్రకటించి మరో 3 నెలల తర్వాత పరీక్ష నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఫోన్ రికవరీ చేసిన ఎస్ఐ .. బాదితునికి ఫోన్ అందజేత



**మంగపేట జూన్19,**
మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన అన్వర్ఖాన్ తన మెబైల్ ఫోన్ పోయింది అని గత 6నెలల క్రితం మంగపేట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎట్టకేలకు సీఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ఎక్కడ ఉందో గుర్తించి దానిని పట్టుకుని బాదితునికి నూతనంగా విధుల్లో చేరిన ఎస్ఐ టీవీఆర్ సూరి బుధవారం మంగపేట స్టేషన్‌లో ఫోన్‌ను అందించారు. మంగపేట మండల పరిధిలో ఎవరైనా ఫోన్‌ను పోగొట్టుకుంటే మంగపేట స్టేషన్‌లో పిర్యాదు చేయాలని ఆయన కోరారు.

**గోదావరిని పరిశీలించిన ఎస్ఐ**
మంగపేట మండలంలోని కమలాపురం ఇంటెక్వెల్ వద్ద గోదావరి పరివాహక ప్రాంతాన్ని



ఎస్ఐ టీవీఆర్ సూరి బుధవారం పరిశీలించారు. ప్రతీ సంవత్సరం ఇదే ప్రదేశంలో ప్రమాధవ శాత్తు గోదావరిలో మునిగి మృతి చెందుతున్నారు. గోదావరిలో ఈతకు వెళ్ళ వద్దని అక్కడ ఉన్న వారికి సూచించారు. అదే విధంగా వర్షాలు పడే అవకాశం ఉండటంతో తన సిబ్బందితో కలిసి గోదావరి పరిసరాలను పరిశీలించారు.

## సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దాం

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క)**

**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :**
సమాజం నుండి సికిల్ సెల్ వ్యాధిని నిర్మూలిద్దామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. స్తానిక ములుగు జిల్లా ఆసుపత్రిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం ను పురస్కరించుకొని భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పరుచుకున్న లక్ష్యం 2024 సంవత్సరానికి సమాజం నుండి సికిల్ వ్యాధిని నిర్మూలించడానికి అవగాహన కార్యక్రమం, సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమమునకు రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి రాకుండా చూసుకోవాలని రక్తమార్పిడి లాంటివి చాలా కష్టంగా ఉంటాయని, ఈ వ్యాధితో ఎవ్వరూ చనిపోకూడదని, వ్యాధి వచ్చిన వారికి నిర్ధారణ జరిగిన వారికి కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో వైద్య సిబ్బంది డాక్టర్లు అవగాహన కార్యక్రమాలు, రోగనిర్ధారణ శిభిరాలు నిర్వహించాలని సూచించారు. రాబోవు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక వైద్యశాలలో వైద్యులు అలర్ట్‌గా ఉండాలని, ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలని అన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన వైద్య సేవలు గిరిజన ప్రజలకు అందించాలని, అంకిత భావంతో సేవలు అందించినట్లయితే గిరిజనులు వైద్య సిబ్బందిని తమ గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుక్త వయస్సు అమ్మాయిల్లో ఎక్కువగా సికిల్ సెల్ వ్యాధి వస్తుందని, జిల్లాలో 2300 మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి వచ్చిందని తెలిపారు. వ్యాధి రాకుండా నియంత్రించాలని, ఒకరి నుండి ఇంకొకరికి వ్యాపించకుండా కట్టడి చేయాలని తెలిపారు. సికిల్ సెల్ జన్యు పరంగా వస్తుందని, దాన్ని రాకుండా చూసుకోవాలని, నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, ప్రజలను కోరారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి వంశపారంపర్యంగా వస్తుందని, తల్లిదండ్రులలో ఇద్దరికీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే పిల్లలకు వస్తుందని, ఒకవేళ తల్లిదండ్రులలో ఒకరికి సికిల్ సెల్ వ్యాధి ఉండి ఇంకొకరిరి లేనట్లయితే 25 శాతం వ్యాధి వస్తుందని, లేదా రాకపోవచ్చునని, సికిల్ సెల్ ఎర్ర రక్తకణం కొడవలి రూపంలో ఉండి రక్తహీనతకు దారి తీస్తుందని, సికిల్ సెల్ వ్యాధి లక్షణాలు, రక్తహీనత, కీళ్ల నొప్పులు, కీళ్ల వాపులు, తరచుగా జ్వరం వస్తుందని, చాతినొప్పి అరుదుగా ఉంటుందని, ఆయాసం వస్తుందని అన్నారు. చికిత్సలో భాగంగా హైడ్రాక్స్ యూరియా, రక్త మార్పిడి, మూలగ మార్పిడి, ఫోలిక్ ఆసిడ్, మాత్రలు ఉంటాయని, సికిల్ సెల్ వ్యాధి ఉన్నవారు పెళ్లి చేసుకోకూడదని తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్‌లో మంత్రి రక్త పరీక్ష నమూనా ఇచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షల సెల్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. మోహన్ లాల్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్, డెమె తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్‌వైజర్ లు దుర్గారావు, సంపత్, భాస్కర్, సంపత్ రావు, రాయినిగూడెం ఆరోగ్య కేంద్రం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## న్యాయం జరిగేవరకు పోరాడుతాం



**వెంకటాపురం(నూగూరు), జూన్19, ప్రభాతవార్త:**
గోండ్వానా సంక్షేమ పరిషత్ అద్వర్యంలో జరుగుతున్న రిలే నిరహారదీక్షలు పదవరోజుకి చేరాయి యాకన్నగూడెం ఆదివాసీ మహిళలు జిపిస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మెడలో పూలమాలవేసి దీక్షలను ప్రారంభించి వారి మద్దతును తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోమరంబీం కాలనీ వాసులు చేస్తున్న భూపోరాటం న్యాయబద్దం అయినది అని గత పది రోజులుగా రిలేనిరహార దీక్షలు చేస్తున్న అధికారులకి పట్టింపులేదని ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూమిపై పోలీసులు అంక్షలు విధిచడం దారుణం అన్నారు వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కోనసాగిస్తాం అన్నారు . జిపిస్పి కార్యనిర్వహక అద్యక్షుడు పూఎం ప్రతాప్, యాకన్నగూడెం అదివాసి మహిళలు, కోమరబీమ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నడికూడ, ప్రభాతవార్త:**



కాంగ్రేస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నడికూడ మండల కేంద్రంలో మండల నాయకులు ఆద్వర్యంలో జరిగాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు, నాయకులు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.

# మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగులో మెగా జాబ్ మేళా

### 52 ప్రైవేటు కంపెనీలు, 2000 ఉద్యోగాలు

### యువత ఉద్యోగాలు సాధించి ఆర్థిక భరోసా కల్పించాలి

### అవరోధాలను అధిరోహిస్తేనే విజయ తీరాలకు చేరుతారు

### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ

### వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలి : జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు, జూన్ 19, ప్రభాతవార్త :**
యువత ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా లోని ఇంచర్ల గ్రామంలోని ఎం.ఆర్ ఫంక్షన్ హాలులో 52 ప్రైవేటు కంపెనీలు, 2000 ఖాళీల ఉద్యోగాలతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర, ఎస్పీ డా. శబరీష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉండే స్థానిక యువత ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పించాలని దీనికి అనుగుణంగా 2 వేల ఖాళీ ఉద్యోగాలతో 52 ప్రైవేటు కంపెనీలతో మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనేక మంది యువత జాబ్ మేళాలకు హాజరై ఉద్యోగాలు సాధించిన అనంతరం పది రోజులు విధులు నిర్వర్తించి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంతో వచ్చిన అవకాశాన్ని వదిలేస్తున్నారని కష్టాలను ఎదుర్కొని నిలబడితేనే విజయం వరిస్తుందని అన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా 7వ తరగతి నుండి ఉన్నత చదువులు చదివిన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామీణ స్థానిక యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని యువతకు ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించడం కోసం ములుగు జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ మాట్లాడుతూ వచ్చిన ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని, యువత కష్టపడితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ఉద్యోగం సాధించడం ద్వారా కుటుంబంలో ఆర్థిక అభివృద్ధి వికసిస్తుందని మంత్రి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఏ ఇతర రంగాలలో ఉండే ఉద్యోగాలలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, వాటిని అదిగమిస్తూ ముందుకు వెళితేనే జీవితంలో విజయం సాధిస్తామని యువతకు తెలిపారు. ఈ సందర్భంగా జాబ్ మేళలో 52 కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన 700 మంది యువతీ యువకులకు నియామక పత్రాలు మంత్రి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డీఎస్పీ రవీందర్, వివిధ ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు, యువతీ యువకులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతిలో ముందుంచాలి

## రూ. 49.53 లక్షలతో మిషన్ భగీరథ పనులు

### పనులు ప్రారంభించిన మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క



ములుగు, జూన్ 19, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో రూ. 49.53 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మాణం చేస్తున్న మిషన్ భగీరథ అంతర్గత త్రాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే ములుగు జిల్లాను ప్రగతి పథంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా త్రాగునీటి పైపు లైన్ లు లీకేజీ అవ్వడం వల్ల ప్రజలు కలుషిత నీరు త్రాగి అనారోగ్యం పాలు అవుతున్నారని ఇలాంటి ఘటనలు మన ప్రాంతంలో జరుగకుండా అధికారులు అప్రమత్తమై పైపు లైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంకటాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్ల కనెక్షన్ లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి వెంటనే రూ. 49.53 లక్షలు నిధులతో నూతన పైపులైన్ నిర్మాణం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు నల్ల నీటి సరఫరా అందించాలనే ఉద్దేశ్యంతో స్థానిక మంత్రి ప్రత్యేక చొరవతో నూతన పైపు లైన్ నిర్మాణం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని ద్వారా 12 వార్డుల్లో 450 గృహాలకు సురక్షిత మంచి నీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల పి. శ్రీజ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మల్లేశ్, డిఈ అజహర్ సయ్యద్, మండల ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత, పోశాల అనిత, తహసీల్దార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, జూన్ 19, ప్రభాతవార్త : సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ములుగు మండలం బండారుపల్లి పరిధిలో 16 ఎకరాల స్థల విస్తీర్ణంలో 47 కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులలో వేగం పెంచాలని సంబంధిత కాంట్రాక్టర్ ను, సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడితే బిల్డింగ్ అంతర్గత పనులను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టరేట్ నిర్మాణ బ్లూ ప్రింట్ ను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ ఆకృతి, తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతి తమకు రోజు వారీగా తెలియజేయాలని, పనులను నిర్లక్ష్యం వహించకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఈ వెంకటరమణ, ఏఈ రాకేష్, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లక్క పార్థివ దేహానికి బిఆర్ఎస్ నివాళులు

### మల్లమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

### గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్

ములుగు, జూన్ 19, ప్రభాతవార్త : ములుగు మండలం కాశిందేవిపేట గ్రామానికి చెందిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ మట్టెల అశోక్ తల్లి మట్టెల మల్లక్క అనారోగ్యం తో మరణించింది. బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య అమర్ సింగ్ ద్వారా సమాచారం అందుకున్న బిఆర్ఎస్ నాయకులు గ్రామానికి వచ్చి మల్లక్క మృతదేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పోలెపు శ్రీనివాస్, ఎంపిటీసీ స్వామి రావు, మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజా హుస్సేన్, వార్డు మెంబర్ భాస్కర్, ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు సనీయర్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఎమార్వో నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.మండల పరిదిలో 64 మంది లబ్దిదారులకు 64,07,424 లక్షల రూపాయల విలువ గల చెక్కులను కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయినవి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశల వారిగా అమలు చేస్తామని గత పాలకుల కంటే బిన్నంగా అభివృద్ది చేసి చూపిస్తామని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కొడెపాక సుమలత, ఎంపిపి మచ్చ అనసూర్య, నాయకులు మలహాల్‌రావు, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల గ్రామ కమిటి అధ్యక్షులు,కార్యకర్తలు కళ్యాణలక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఉపాది హామీ పనులపై సమీక్షా సమావేశం



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాది పనులపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ పిడి శ్రీనివాసరావు,డిటిసి శ్రీధర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఉపాది హామీ అదికారులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఈ సమావేశంలో ఇప్పటి వరకు గ్రామాల్లో చేసిన ఉపాది హామీ పనులపై చర్చించడం జరిగింది.మండల పరిదిలోని గ్రామాలలో పర్యటించి ఉపాది హామీ పనులను పరిశీలించడం జరుగుతుందని అన్ని రికార్డులు ఉండాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అప్జల్,ఎపివో విద్యావతి,ఈసీ రజనీకాంత్,టెక్నికల్ అసిస్టెంట్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రాయపర్తి ప్రభాతవార్త: బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపి, జన్మదిన ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ కాంగ్రెస్ బ్లాకన అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.అఫ్రోజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త: కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాజు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి అనంతరం అతిథులు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల యువకులకు సృజనాత్మకత సాంకేతిక పరిజ్ఞానం అందించేదుకు కాంగ్రెస్ యువరాజు అయిన రాహుల్ గాంధీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డబ్బా శంకర్, ఒల్లాల రమేష్, ఏనుగు కోటేశ్వర్, పచునూరి కరుణాకర్, కిషోర్, మైనార్టీ నాయకులు తకిల్ పాషా, ముల్కనూర్ యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడికందుల రాజు, వల్లెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి: మండల కేంద్రంలో బస్టాండు సమీపంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ వేడుకలలో భాగంగా కార్యకర్తలకు బాటసారులకు స్వీట్లు, పండ్లు పంచారు. అనంతరం పాఠశాలకు వెళ్లి పరీక్ష ప్యాడ్లతో పాటు బనానా స్వీట్లు పంచి రాహుల్ గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతాజి తంగళ్లపల్లి రమేష్, గోలి రాజేశ్వరరావు, సూరయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు కొండెక్కే !

*మొదటి పేజీ తరువాయి :*

నిత్యం నిత్యవసరాలు ఖరీదులు చేసుకునే కూలీలకు పని లేదు..దాంతో పెరిగిన కూరగాయల ధరలతో కొనలేని స్థితిలో సామాన్య జనులు,కూలీలు అవస్థలు పడుతున్నారు.కూరగాయల ధరలు కూడా కొండెక్కాయి.పేదలు తినే టమాట ధర రూ.80కిలో, పచ్చిమిర్చి రూ.120కిలో పలకడంతో జనం కారంతో ఎల్లిపాయలు కలిపి తినే దుస్థితి నెలకొంది.ఉల్లిగడ్డల ధరలు రోజు రోజుకు తిరిగి పోతూనే ఉన్నది.దీంతో తిందామంటే తిండి లేదు. కొందామంటే డబ్బులు లేవు అని జనం అలమటిస్తున్నారు.నిత్యం కూరలలో ఉపయోగించే ఉల్లిగడ్డ, టమాట ధరలు ఆకాశాన్ని అంటాయి.ప్రతిరోజు ఏ వంట చేసిన తప్పకుండా కూరగాయాలతో పాటు ఆకురూరల వంటలో ఇతర ఏ కూర చేయాలన్న మహిళలు ఇంట్లో తప్పకుండా ఉల్లిగడ్డ, టమాటా ఉండవలసిందే అలాంటి టమాట ఉల్లి ధరలు సామాన్య ప్రజలకు అందనంత దూరంలో ఆకాశాన్ని అంటాయి.ప్రస్తుతం మార్కెట్లో మిగతా కూరగాయల కంటే టమాటా, ఉల్లిగడ్డ విపరీతంగా ధరలు పెరిగాయి.కిలో టమాటా రూ.80 రూపాయలు పలుకుతుంది.అదేవిధంగాగా ఉల్లిగడ్డ గత వారం రోజుల క్రిందట రూ.30 రూపాయలు ఉన్న ఉల్లిగడ్డ ప్రస్తుతం 40 నుండి 50 రూపాయల వరకు ధర పలుకుతుంది.ఈ విధంగా ఉల్లిగడ్డ టమాటలను ప్రతినిత్యం ఉపయోగించి ఆహారపు వస్తువుగా ఎంతో ప్రాముఖ్యత ఉంది.ఎలాంటి కూరగాయలలో రుచి కోసం వేసుకోవడానికి ఉపయోగించే టమాట, ఉల్లిగడ్డ ధరలు అమాంతం పెరగడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేసి తినలేని పరిస్థితి ఏర్పడింది.రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలు కూలి కాయ కష్టం ప్రతిరోజు శ్రమ దోపిడి చేసు కాయం కష్టం చేసినప్పటికీ తినకపోతే తిండి లేదు.అమ్మబోతే అడవి అన్న చందంగా పేద ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు.పరిస్థితులకు అనుకూలంగా వర్షాభావ పరిస్థితులు ఇటీవల అకాల వర్షాలతో ఉల్లిగడ్డ, టమాట ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్లో దిగుమతి తగ్గిపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారస్తులు అంటున్నారు.నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్థత వలన కూరగాయలు,ఆకుకూరల ధరలతో పాటు కిరాణా షాపుల్లో పప్పు నూనె ధరలు పెరిగిపోతున్నాయని పేద మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాలు ధరలను అదుపు చేయవలసిన బాధ్యతలు ఉన్నప్పటికీ ప్రభుత్వాలు అసమర్థత వలనే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆరోపిస్తున్నారు.ఉల్లిగడ్డ, టమాట ధరతో పాటు పచ్చిమిరపకాయలు, క్యాప్సికం, ఆకుకూరల ధరలు దడ పట్టిస్తున్నాయని పేద ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైనా పెరుగు తున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని పెరిగిన టమాట, ఉల్లి ధరలను తగ్గిం చాలని పేద ప్రజలు కోరుతున్నారు.



# లైంగిక దాడికి పాల్పడ్డ కాళేశ్వరం ఎస్సైపై వేటు

*మొదటి పేజీ తరువాయి :*

15వ తేదీన 10 గంటల సమ యంలో బాధిత మహిళా కానిస్టేబుల్ తన విధులు ముగించు కుని తన నివాసమైన పాత కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లోని తన గదికి చేరుకుని నిద్రిస్తుండగా సుమారు ఒంటిగంట ప్రాంతంలో ఎస్సై భవానిసేన్ అక్రమంగా కిటిలోంచి వచ్చి అత్యాచారానికి యత్నించాడు.నిద్రలోంచి మేల్కొన్న బాధితురాలు ఎస్సైని ప్రతిఘటించగా తన సర్వీస్ రివాల్వర్‌తో బెదిరించి బలవంతంగా అత్యాచారం చేసి విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు విచారణలో బాధిత మహిళా హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నట్లు సీపీ తెలిపారు.అలాగే గత 20 రోజుల క్రితం మహిళా హెడ్ కానిస్టేబుల్‌తో ఎలాగైనా కలవాలని దుర్భుద్ధితో రాత్రి సమయంలో కాలు స్లిప్ అయ్యిందని ఫోన్‌చేయగా పై అధికారి కావడంతో నిజమేనని నమ్మి గదిలోకి వెళ్లడంతో ఇదే అదనుగా భావించిన ఎస్సై భవానిసేన్ లైంగికంగా ప్రలోభ పెట్టడంతో అతడిని తోసేసి తన గదిలోకి వెళ్లి దోరు వేసుకుంది.ఎస్సై ఆగడాలు భరించలేనని భావించిన అద్దె గది కోసం వెతుకుతున్న క్రమంలోనే ఈనెల 16వ తేదీన ఒంటిగంట సమయంలో అత్యాచారానికి ఒడిగట్టాడు.ఘటనపై బాధిత మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో యూ/ఎస్ 449,376(2)(ఏ)(బీ)324,506,ఐ.పి.సి కింద విచారణ అధికారిగా ఉన్న భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు కేసు నమోదు చేశారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలగా బాధిత మహిళను మెడికల్ ఎగ్జామి నేషన్ కోసం ఆసుపత్రికి తరలించారు. నింది తుడు భవానిసేన్‌ను అరెస్ట్‌చేసి భూపాల పల్లి ఫస్ట్ క్లాస్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు ఎదుట హాజరుపరిచారు. పని ష్మెంట్‌తో బదిలీ గతంలో ఆసి ఫాబాద్ జిల్లా రెబ్బెన పోలిస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో పోలీస్ ఉద్యోగాలకు ప్రిపేరయ్యే యువతికి మెటీరియల్ ఇప్పిస్తానని ఆఫీసుకు పిలిపించి ఆమెపై వేధింపులకు పాల్పడగా యువతి ఫిర్యాదు మేరకు అదే రెబ్బెన పీఎస్‌లో 354 ఐపీసీ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన ఉన్నతాధికారులు ఎస్సై భవానిసేన్‌ని సస్పెండ్ చేయగా ఇప్పటికీ ఆ కేసు ఆసిఫాబాద్ కోర్టులో ట్రయల్ నడుస్తుంది.





**సర్వీస్ నుంచి ఎస్సై తొలగింపు**

కాళేశ్వరం మహిళా హెడ్ కానిస్టేబుల్ ఘటనపై సమగ్ర నివేదికను పరిశీలించిన మల్టీజోన్ ఐజీ ఏవి రంగరాథ్ ఎస్సై హెదాను అడ్డుపెట్టు కుని మరో ముగ్గురు మహిళా కానిస్టేబుళ్లపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో పాటు ఎస్సై తరుచుగా లైంగిక దాడులు,వేధింపులకు పాల్పడే వ్యవహారం పోలీస్‌శాఖ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉండడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 311 ప్రకారం సర్వీసు నుండి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ఐజీ రంగనాథ్ వెల్లడించారు.

# హడలెత్తిస్తున్న అవిశ్వాసం

*మొదటి పేజీ తరువాయి :*

జోరు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే వరంగల్ గ్రేటర్‌లో ముసలం జోరందుకుంది.

**మేయర్‌పై గుర్రుగా..**

గ్రేటర్ వరంగల్ మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు మెజారిటీ కార్పొరేటర్లు ఉవ్విళ్లూరుతున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది మేయర్‌గా ఎన్నికైన గుండు సుధారాణి ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మేయర్‌పై ఆగ్రహంతో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆమెపై అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని డిప్యూటీ మేయర్ చాంబర్‌లో అసంతృప్త కార్పొరేటర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి నియంతృత్వ పోకడలతో విసుగు చెందామని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. గురువారం జరిగే బడ్జెట్, సర్వసభ్య సమావేశం బహిష్కరిస్తామని హెచ్చరించారు. మెజారిటీ కార్పొరేటర్లు కోరినట్లు జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అలాగే గురువారం కూడా సమావేశమయ్యారు. స్థానిక సంస్థల పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం మేయర్ గుండ సుధారాణి కార్పొరేటర్ పదవీ రద్దు చేయాలని బల్దియా కమిషనర్‌కు కార్పొరేటర్లు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని కోరారు. దీంతో వరంగల్ గ్రేటర్‌లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

**అంతా ఒక్కటై...**

కాంగ్రెస్ పార్టీలో చేరితే మేయర్ కుర్చీ సేఫ్‌గా ఉంటుందని భావించిన సుధారాణికి మెజారిటీలో కార్పొరేటర్లు ఆమెపై గుర్రుగా ఉన్నారు. ఆమె అంటే గిట్టని వారి సంఖ్య భారీగా పెరిగింది. గ్రేటర్ వరంగల్ పరిధిలో మొత్తం 66 డివిజన్లు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కాంగ్రెస్‌లో చేరిన కొత్త, పాత కార్పొరేటర్ 34 మంది ఉన్నారు. బీఆర్ఎస్‌లో 22 మంది కార్పొరేటర్లు, 10 మంది బీజేపీ సభ్యులుగా ఉన్నారు. కాగా, బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లతో పాటు కాంగ్రెస్‌లో ఉన్న కొంత మంది గుర్రుగా ఉన్న కార్పొరేటర్లు మద్దతుతో అవిశ్వాసం పెట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ముంపు ప్రాంతవాసులకి ఇళ్ళ స్థలాలు కేటాయించాలి

**కోర్సా నర్సింహామూర్తి**

*వెంకటాపురం(నూగూరు),జూన్19,(ప్రభాతవార్త):*



వర్షాకాలం ముంపుకి గురయ్యే ప్రాంతాల్లో నివసించే వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వరదల సమయంలో చాల ఏజెన్సీ గ్రామాలు ముంపుకి గురికావడంతో తీవ్రిబ్బందులు ఎదుర్కోంటున్నారు దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ ఆదివాసీ నవ నిర్మాణసేన రాష్ట్ర అధ్యక్షులు కోర్సా నర్సింహామూర్తి డిమాండ్ చేశారు.దీనిపై మండల ప్రత్యేకఅధికారి స్వర్ణలతకి యాకన్నగూడెం గ్రామస్తులు భుధవారం నాడు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రక్కనే ఉన్న గోదావరి ఉప్పొంగడంతో తమ గ్రామం మంపుకి గురి అవుతుంది అని అలా అయిన ప్రతిసారి తమ గ్రామానికి అనుకోని ఉన్న అడవిలో తలదాచుకుంటున్నాం అని తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని తమకి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని భవిష్యత్‌లో పైన కట్టుతున్న ప్రాజెక్ట్‌లు పూర్తి అయితే పూర్తిగా ముంపుకి గురి అవు తాయి అన్నారు ఇదే విషయం పై తాహశీల్దార్ వీరభద్రప్రసాద్,ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎంపివో హన్మంతులకు సైతం వినతిపత్రాలు అందజేశారు ఈకార్య క్రమంలో జీఎస్పీ రాష్ట్రకార్యదర్శి పూనెం సాయి,ఏఎన్ఎస్ కార్య దర్శి కుంజా మహేష్ యాకన్నగూడెం గ్రామస్తులు పాల్గోన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-సిఐ పెండ్యాల దేవేందర్**

*మహబూబాబాద్,జూన్19,(ప్రభాతవార్త*



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. బుధవారం వ్యవసాయశాఖ ఎవో ఎన్.తిరు పతిరెడ్డితో కలసి పట్టణంలోని కణికంత ఏజెన్సిస్, భవాని ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్, శ్రీ రాఘవేంద్ర అగ్రిమాల్ విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించొద్దని అలా చేస్తే వారి షాప్ లైసెన్స్ రద్దు చేసి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి వాటికి రసీదులు తీసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు

## ఉర్సు ఉత్సవాల్లో పటిష్ట బందోబస్తు

**-డిఎస్పి తిరుపతిరావు**

*మహబూబాబాద్,జూన్19,(ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి ఉర్సు ఉత్సవాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఈదులపూసపల్లిలోని హజ్రత్ ఇమామ్ షావలి దర్గాను వారు దర్శించుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోలేదన్నారు. ఈ పవిత్రమైన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయన వెంట రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, ఎస్సై రహమత్‌అలీ, హెడ్‌కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది విజయ్, బాపూజి కిషన్ తదితరులు ఉన్నారు.



# నగరాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం

**నగర మేయర్ గుండు సుధారాణి**

**మేయర్ కమిషనర్‌ను కలిసిన మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు**

**అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ద్వారా వివరణ**

**మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను సత్కరించిన మేయర్, కమిషనర్**



పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) సమావేశ మందిరంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులకు నగరంలో చేపట్టబడి కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిడబ్ల్యుఎంసి శానిటేషన్ విభాగంలో అవలంబిస్తున్న విధానాలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్టపడుతున్న పనులు స్మార్ట్ సిటి పథకం కింద చేపట్టబడిన పనులు మెప్మా సంబంధించి స్వయం సహాయ మహిళ సభ్యులు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు తున్న వివిధ పథకాలు బల్దియా సమకూర్చుకుంటున్న ఆర్థిక వనరుల గురించి ఆయా విభాగాల ఉన్నతా ధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాల్దీవుల కౌన్సిల్ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ బల్దియా సమకూర్చుకునే ఆదాయ వనరులైన పట్టణ ప్రణాళిక, పన్నుల వసూళ్ల ద్వారా ఆర్థిక వనరులను పెంపొందించు కోవడం జరుగుతుందని, జిడబ్ల్యుఎంసి ఆదరించి అవ లంబిస్తునన శానిటేషన్ నిర్వహణకు విధి విధానాలు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా వివరించడం జరిగిందని, ఉద్యానవన విభాగం చక్కని పని తీరును కనబరుస్తున్నదని, ఎవెన్యూ మీడియన్ బ్లాక్ ప్లాంటేషన్లతో పాటు పార్కులు నర్సరీల నిర్వహణ చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కు నిధులు కేటాయిస్తున్నామని, ఇంజనీరింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి స్మార్ట్ సిటీలో భాగంగా నగర వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా అధికారులు వివరించారని, ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ పనితీరు అద్భుతంగా ఉందని, అన్ని విభాగాలను సమన్వయం చేస్తున్నారని, గత రెండు నెలలుగా ఎన్నికల విధుల్లో ఉన్నప్పటికీ ఉత్తమ పనితీరును కనబరిచారని, నగరంలో 66 మంది కార్పొరేటర్లు ఉన్నారని వారు కూడా వివిధ అభివృద్ధి పనుల్లో సహకారం అందిస్తారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంస్కృతిక వారసత్వమైన వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నగరానికి దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రైల్వేజోన్‌లతో కనెక్టివిటి ఉందని, గతంలోనే ఏర్పాటు అయిన ఉన్న ఎయిర్ పోర్టును తిరిగి పునరుద్దరించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన వరంగల్‌పై



ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి నగరం ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య స్ట్రామ్ వాటర్ డ్రైన్‌ల లేమి అని, వాటిని నిర్మించడానికి ప్రభుత్వం టియు ఎఫ్ఐడిసి కింద రూ.250 కోట్లు కేటాయించిందని, ప్రతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని అన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పన్నుల వసూళ్లు, నీటి సరఫరా, ప్రజారవాణ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను ఒకేచోట కేంద్రీకృతం చేసి వీక్షించి తగు సలహాలు సూచనలు అందించేలా బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాన్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)ను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులను మేయర్, కమిషనర్లు శాలువాతో సత్కరించి పూలమొక్కలను అందించారు. అనంతరం మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులు మేయర్, కమిషనర్లతో పాటు ఉన్నతాధికారులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం మాల్దీవు కౌన్సిల్ సభ్యులు నగరంలో అవలంబిస్తున్న అత్యున్నత పద్ధతులను క్షేత్ర స్థాయిలో రాంపూర్ బయో మైనింగ్ ప్లాంట్‌ను, ప్రగతి నగర్‌లో మురుగు నీటి శుద్ధికరణ కేంద్రాన్ని పరిశీలించారు. తమ దేశంలో వీటి అమలుకు సహాయ సహ కారాలు అందిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల్దీవ్స్ కౌన్సిల్ సభ్యులతో పాటు అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, బల్దియా ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, పిఆర్ఓ ఆయూబ్ ఆలీ, సిఎంహెచ్ఓ డా.రాజేష్, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారావు, రవీందర్, డిసి పి.ప్రకాశ్ రెడ్డి, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఒలేటి పాల్గొన్నారు.

# గర్బిణీలు,చిన్నారులకు పౌష్ఠికాహారం అందించాలి

**- అంగన్‌వాడీకేంద్రాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అంగన్వాడీల్లో గర్బిణీలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సీడీపీవోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో అంగన్‌వాడీ కేంద్రాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల నమోదుశాతం పెరగాలన్నారు. కొత్తగా పిల్లల నమోదును పెంచాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలలో టీచర్లు, సిబ్బంది ప్రతీరోజు తప్పనిసరిగా హాజరుకావాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. చిన్నారుల స్క్రీనింగ్, బరువును అత్యంత జాగ్రత్తగా కొలవాలని, ఈ నెల 29వ తేదీ వరకు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని, జిల్లాలో 0-5ఏళ్ల చిన్నారులు 23,777మంది ఉన్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే ఆహారంపట్ల అవగాహన కల్పించాలని సూచించారు. యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించి ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని సీడీపీవోలను ఆదేశించారు. చిన్నారుల బరువుపై సూపర్వైజర్‌లు, ప్రాజెక్టు అధికారులు ప్రతీరోజు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. గర్బిణీలు, చిన్నారులకు అందించే ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్లు, పాలు, కూరగాయలు తదితర వాటిపై నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ రిజిస్టర్‌లను, స్టాక్‌ను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు అల్ఫాబెట్లు, నంబర్‌లను, హ్యాండ్‌రైటింగ్ బేసిక్ విద్యను నేర్పించాలని, ప్రాథమికంగా ఐదు కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయల మొక్కలను నాటి పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్లాస్టిక్ వాడాన్ని నిషేధించాలని, దానిపై సర్టిఫైడ్ నివేదికను సమర్పించాలని సూపర్‌వైజర్లు, సెక్టార్ అధికారులకు స్పష్టం చేశారు. సఖి కేంద్రాల్లో నమోదయ్యే కేసులను పరిశీలించి బాలిక సంరక్షణ నేపథ్యంలో గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం గావించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. సమావేశంలో డీడబ్ల్యుఓ జయంతి, డీసీపీఓ రవికాంత్, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి, ఫ్లోరెన్స్ సూపర్‌వైజర్లు, పోషణ్ అభ్యాన్ సిబ్బంది, సఖి సిబ్బంది, బాలల పరిరక్షణ సిబ్బంది, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఎఫ్ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక సిఈఓ ఉద్యోగానికై ధరఖాస్తులు

నెల్లికుదురు, ప్రభాతవార్త

మండలంలోని మహిళా రైతు ఉత్పత్తిదారుల తాత్కాలిక ముఖ్యకార్య నిర్వాహణ అధికారి( సిఈఓ) ఉద్యోగం కొరకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎఫ్‌పిసి చైర్మెన్ కాలేరు రమ,వెలుగు ఏపిఎం వరదయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ ఉద్యోగానికై అభ్యర్దుల వయస్సు 35సం.లోబడి,ఏదేని గుర్తింపు పొందిన విద్యాసంస్థల నుండి అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్,అగ్రికల్చర్ మార్కెటింగ్,అగ్రికల్చర్ డిప్లమ,అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్‌మెంట్ తత్సమాన కోర్సులో అర్హత కలిగి,ఒక్క సంవత్సరం వ్యవసాయ అనుభవం కలిగి ఉండాలన్నారు.ఎఫ్‌పిసి షేర్ కలిగిన మహిళా సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఆసక్తి కలిగిన అభ్యర్దులో జూన్ 24లోపు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సంబంధిత దరఖాస్తు పత్రాలను అందచేయాలని సూచించారు.దరఖాస్తుల పరిశీలన అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.




## పీజీటీ-బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో పనిచేయుటకు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పీజీటీ - బయోసైన్స్ ఉద్యోగ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఎడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులోపు ఉన్నవారు, భోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి తెలిపారు. విద్యార్హతలు, నియమ నిబంధనలకు సంబంధించిన వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో జనగామలో సంప్రదించగలరని, దరఖాస్తులను ఈనెల 20వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 4.30గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎఫ్-25 నందుగల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించా లన్నారు. మరిన్ని వివరాలకు 9951933034 / 9059679793 నంబరులో సంప్రదించాలన్నారు.

## సికిల్‌సెల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

కురవి, ప్రభాతవార్త



సికిల్‌సెల్ వ్యాది పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యురాలు విరాజిత అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు సికిల్‌సెల్ వ్యాదిపై అవగాహన కల్పించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత, కీళ్ల నొప్పులు, పెరుగుదల లోపం, దృష్టిలోపం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించి సికిల్‌సెల్ పరీక్ష చేయించుకోవాలన్నారు. 40ఏళ్ల వయసు లోపు ఉన్న వారు ఈ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో వీరబాబు, ఎంపివో విజయలక్ష్మి, నర్సులు అనురాధ, రవిత, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించాలి : విద్యుత్ సిఎండి

నెల్లికుదురు, ప్రభాతవార్త



ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సేవలు అందించాలని టిజిఎన్ పిడిసిఎల్ సిఎండి వరున్‌రెడ్డి విద్యుత్ అధికా రులకు దిశా,నిర్దేశం చేశారు. బుధవారం మండల ంలోని నల్లగుట్ట తండాలో చేపడుతున్న విద్యుత్ పనుల పురోభివృద్దిని పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నిర్వహణను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరం విద్యుత్‌ను ఏలాంటి కోతలు లేకుండా (అంతరాయం) అందించాలని,విద్యుత్ ప్రమాధాలు జరుగకుండా ప్రతి ఉద్యోగి ఎప్పడికప్పుడు అన్వేషిస్తుండాలని పలు సూచనలు సలహాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిఎం వరంగల్ రాజు చౌహాన్,ఎస్ఈ మహబాద్ జె నరేష్,డిఈ టెక్ సిఎండి అనీల్ కుమార్,డిఈ ఆఫరేషన్ తొర్రూరు జి మదుసూదన్,డిఈ ఆఫరేషన్ మహబాద్ విజయ కురమార్, నెల్లికుదురు ఏఈ సింధు,బార్గవి,సబ్ ఇంజనీర్ హరీష్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈరోడ్డు...నరకానికి రహదారి..!!

**-ఎమ్మెల్యే శ్రీహరిగారూ..**

**మారోడ్డు చూడరా..!**

**- గుంతలమయమైన**

**కుసుంబాయితండా నుంచి**

**రఘునాథపల్లి రోడ్డు**



*రఘునాథపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :*

ఎన్ని ప్రభుత్వాలు మారినా రోడ్డు దీనస్థితిలో మాత్రం ఎటువంటి మార్పులేదని... గుంతలమయంగా మారిన ఈ రోడ్డు నరకానికి రహదారి చూపెడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షం పడితే ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొందని రహదారిపై ప్రయాణించే వాహనదారులు వాపోతున్నారు. ఒక సూచన ఒక మంచి పని ఎందరికో ఆనందాన్ని పంచుతుంది.. జీవితాన్నే మలుపుతిప్పుతుంది... అలా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామాల పరిధిలో ప్రస్తుతం అభివృద్ధివైపు అడుగులు వేస్తుంది. కాగా, ఆ అభివృద్ధికి మూలం రహదారులు, ప్రయాణ మార్గాలు కారణమవుతాయంటారు. ఐతే అభివృద్ధి చెందుతున్న గ్రామాల్లో కుసుంబాయి తండా నుంచి రఘునాథపల్లి మండలకేంద్రం వరకు ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు కాల్వలుగా ఏర్పడి ఆ రహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు మాత్రం నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. అదుపు తప్పితే మాత్రం అంతే సంగతి వాహనాలు ఢీకొట్టుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఈరహదారిపై ప్రయాణించే ప్రయాణీకులు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామ రైతులు, గిరిజన తండా వాసులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుసుంబాయి తండా నుంచి రఘునాథపల్లి రోడ్డు దుస్థితిని చూడవా అంటూ గిరిజన ప్రాంత వాసులు ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. గత ప్రభుత్వంలోనైనా బీటీ రోడ్డుగా మారుస్తారని ఎంతో ఆశతో ప్రభుత్వానికి అండగా నిలిచామని, రఘునాథపల్లి గ్రామంతో పాటు మండలకేంద్రానికి వెళ్లాలంటే ఈ గుంతల రోడ్డుపైనే ప్రయాణం సాగించాల్సి వస్తుందని, ఈ గుంతలమయమైన దుస్థితి నుంచి మమ్ములను కాపాడే వారు లేరా అంటు ప్రజలు వాపోతున్నారు. ఏదేమైనా సంబంధిత శాఖ అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ గ్రామాలపై దృష్టిసారించి నరకయాతన చూపించే రహదారుల ఇబ్బందులను తొలగించేలా చూడాలని కోరుతున్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## వెస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేట్టిన రాజమహేంద్రనాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్ 2010 గ్రూప్-1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే రాజమహేంద్రనాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపాలపల్లి జిల్లా వెళ్లారు. అక్కడినుంచి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేశారు.

**-జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీపీ...:**

వెస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన డీసీపీ రాజమహేంద్రనాయక్ బుధవారం జనగామజిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం మండల యువజన కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్‌పార్టీ శ్రేణులంతా కలిసి మండలకేంద్రంలో కేక్‌కట్ చేసి రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం మణికంఠ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, మండల నాయకులు గుగులోతు కొమురెల్లి, రాజ్‌కుమార్, కొలిపాక మల్లేశ్, తోటకూరి రమేష్, రంగురాజు, గౌరగల్ల బాలు, టోని, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిర ఆదేశాల మేరకు బుధవారం చిల్పూర్ మండలకేంద్రంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, సమన్వయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి లింగారెడ్డి, సునీల్ తీగల మహేందర్, పాశం సురేష్, రంజిత్‌రెడ్డి, గుట్ట చైర్మన్ యాదిరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, జిల్లానాయకులు మాలోతురాజ్, దార మహేందర్, సీనియర్ నాయకులు తాళ్లపల్లి భిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, మహిళ అధ్యక్షురాలు శోభ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పవన్, మండల నాయకుడు రంగురమేష్, రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్, రాజయ్య, జమ్మయ్య, యాదగిరి, నరేష్, కిష్టయ్య, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ యువతరానికి ఆదర్శం అని, ఆయన ఆలోచనలు అనుసరమార్గమని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో నాయకులు దామెర థామస్, లూకా, గోరంతల వీరన్న, ఇంద్రారెడ్డి, ఎర్రసిద్దులు, ప్రకాశం, రవీందర్, సాయిరెడ్డి, యాకూబ్, కనకయ్య, అరుణ్‌రెడ్డి, శ్రీనివాస్, కొయ్యడరాజు, నవీన్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

*పాలకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం కొండాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు చిట్యాల వేణు, గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్‌లు తోటి వైద్య ఆర్ఎంపీగా పనిచేస్తున్న కోనేటి రమేష్ భార్య పద్మ మృతిచెందింది. ఈసందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఆర్ఎంపీ పీఎంపీ మండల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి బిర్రు సోమేశ్వర్, వేముల శ్రీనివాస్, చిదురాల మహేందర్, రమేష్,గుగులోతు ఒంకార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*పాలకుర్తి, జూన్ 19 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, యూత్ అధ్యక్షుడు మాదాసు హరీష్, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, బీసీసెల్ అధ్యక్షుడు బైకాని ఐలేష్,మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, సోమ శ్రీకాంత్, ముస్కు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై దాడిని ఖండిస్తూ నిరసన

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*



జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి సొంబయ్యపై భౌతికదాడిని నిరసిస్తూ బుధవారం తరిగొప్పుల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ నేతృత్వంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో భౌతికదాడులు చేయడం దురదృష్టకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల కార్యదర్శులు ఖండించారు. పంచాయతీ కార్యదర్శులు భాగ్యలక్ష్మి, రవీందర్, అమరేందర్‌రెడ్డి, కుమార్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## యువత చేయూత

*తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన చింతల గాలమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించింది. గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి కుమారైకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో సభ్యులు భోగం అనూప్, అక్తర్, తరుణ్, బందరాజు పాల్గొన్నారు.



# భార్య ఉండగానే మరొకరితో అక్రమసంబంధం పెట్టుకున్న భర్త

**-మనస్థాపం చెంది భార్య ఆత్మహత్య**

**-కన్నీటి పర్యాంతం అయిన నల్లబెల్లి మండల కేంద్రం**

*నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త*



భార్య ఉండగానే మరో అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను చిత్రహింసలకు గురిచేయడంతో ఆ భార్య మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మృతురాలి తల్లిదండ్రులు, పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఈర్ల రమేష్, కూతురు వైష్ణవిని ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన రెడ్డి శంకర్ కుమారుడు పవన్‌కుమార్ అలియాస్ ప్రశాంత్‌కు గత మూడు నెలల క్రితం 20లక్షల నగదుతో పాటు 25 తులాల బంగారం, కోటి రూపాయల విలువ చేసే ఎకరం భూమిని కట్నంగా ఇచ్చి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు. ఈ నేపథ్యంలో గత మూడు నెలలుగా తరుచు గొడవలు పడటంతో పాటు అత్తామామ, భర్త, మరిది ఇబ్బందులకు గురిచేయడంతో పాటు భర్తకు అక్రమ సంబంధం ఉన్న విషయాన్ని సైతం తోసిపుచ్చి అలానే చేస్తాడంటూ భయబ్రాంతులకు గురిచేసి ఇబ్బందులు పెట్టడంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మందలించినా భర్త వ్యవహారంలో మార్పు రాలేదు. ఇటీవల ఉద్యోగ రీత్యా అనంతపురం జిల్లాకు భార్యను తీసుకెళ్లిన భర్త గతంలో అక్రమ సంబంధం ఉన్నవ్యక్తిని చూపించి ఈమెకు గతంలో నాకు సంబంధం ఉంది నువ్వు వెళ్లిపోవాల్సిందే అంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని మృతురాలి తండ్రి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మృతురాలిని ఇబ్బందికి గురిచేసిన తరుణంలో మళ్లీ భర్త అక్కడి నుండి నీ ఇంటికి వెళ్లిపో అంటూ ట్రేయిన్ ఎక్కించి పంపించి అత్తామామలకు నీ కూతురు వస్తుంది రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లండని పేర్కొనడంతో మృతురాలి వైష్ణవిని మంగళవారం సాయంత్రం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి తండ్రి రమేష్‌తో పాటు తల్లి కూతురిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. దీంతో జరిగిన తతంగమంతా మృతురాలు వైష్ణవి దు:ఖసాగరంలో మునిగిపోతూ తల్లిదండ్రులకు తెలియజేసింది. ఇది గమనించిన తల్లిదండ్రులు సర్దిచెప్పడంతో పాటు ధైర్యం చెప్పినప్పటికి అందరు పడుకున్న అనంతరం వైష్ణవి తన ఇంట్లో ముందు గదిలో ఫ్యాన్‌కు చీరెతో ఉరివేసుకొని కొట్టుమిట్లాడుతూ ఉండటాన్ని గమనించిన తల్లిదండ్రులు 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలోనే మార్గ మధ్యలో వైష్ణవి(25) మృతిచెందింది. మృతురాలు తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రామారావు పేర్కొన్నారు.

**-మండల కేంద్రంలో అలుముకున్న విశాదఛాయలు....**

తాను ఉండగానే తన భర్త మరో అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని వివాహానికి ముందు సైతం తెలియజేయకుండా తనను వివాహం చేసుకొని మోసం చేశాడని ఆపై చిత్రహింసలకు గురిచేశాడని మనస్థాపం చెందిన రెడ్డి వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో మండల కేంద్రంలో బుధవారం విశాదఛాయలు అలుముకున్నాయి. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అక్కడికి చేరుకొని కన్నీటి పర్యాంతమయ్యారు. వైష్ణవి మృతికి కారణమైన రెడ్డి పవన్‌కుమార్ అలియాస్ ప్రశాంత్‌తో పాటు అతని తల్లిదండ్రులను, మరిదిని సైతం కఠినంగా శిక్షించాలని మృతురాలి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## పనులను పరిశీలించిన ఎంపిడివో

*నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త*



మండలంలోని గార్లగడ్డతండా పాఠశాలలో స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు బుధవారం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మా అదర్శ పాఠశాల అభివృద్ధి పథకంలో భాగంగా పాఠశాలలో నీటి వసతి మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి రూపాయలు లక్ష70వేలు మంజూరి కాగా అట్టి పనులను ఎంపిడివో పరిశీలించారు. ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్ననాయక్, ఎంపిటిసి వీరన్న, వీఆర్వో, వీఆర్ఏ సాయిరామ్, పాఠశాల కమిటీ ఛైర్మన్ కమల, సభ్యులు భద్రు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్‌పై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యారా ప్రశాంత్**

*నర్సంపేట, జూన్ 19,ప్రభాతవార్త*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద నీట్ పేపర్‌పైన సమగ్ర విచారణ జరిపించాలని నిరసన తెలియజేశారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ ఈనెల 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 67 మందికి 720 మార్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి రావడం అలాగే అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుండి ఉండడం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా తీవ్రమైన అనుమానాలకు దారితీసిందని నిరుడు ఇద్దరికి అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు రాగ దేశవ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నుండి ఆందోళన చేయడం జరుగుతూనే ఉందన్నారు.కేంద్రం అసమర్ధత అధికారుల అలసత్వం కారణంగా లక్షలాదిమంది నీట్ రాసిన విద్యార్థులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని దీనిపై వెంటనే ప్రధానమంత్రి స్పందించాలని ఇప్పటికైనా ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.విచారణలో దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని,వెంటనే నీట్ 2024 పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అలాగే సక్రమంగా ఏ పరీక్షను కూడా నిర్వహించలేనటువంటి ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు పొన్నాల తరుణ్, శివకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

*నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన కందికట్ల అజయ్(19) అనే యువకుడు బుధవారం మృతిచెందాడు. పట్టణంలోని వల్లబ్‌నగర్ ఏరియాకు చెందిన అజయ్ వృత్తి రీత్యా కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. బుధవారం ఉదయం అకస్మాత్తుగా మృతిచెందడంతో ఆయన మృతి పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*నల్లబెల్లి, జూన్ 19, ప్రభాతవార్త*

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు యువనేత కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరి పక్షనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారు శేఖర్‌గౌడ్, వైనాల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్‌సింగ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, కార్యదర్శులు జట్టి రామ్మూర్తి, మామిండ్ల కొమురెల్లి, ఇంద్రారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, నాయకులు రఘుపతి, బావ్‌సింగ్, మహేష్, ఉపేందర్‌రెడ్డి, మల్లయ్య, రాజిరెడ్డి, కృష్ణ, బిక్షపతి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో.....:**మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఓపిక పట్టుదల ఎంతో మందికి స్పూర్తిదాయకమని, ఇలాంటి స్పూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు. మీ నిజాయితీ కలిగిన కృషితో విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. రాహుల్‌గాంధీ జాతి సమైక్యత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి రాహుల్‌గాంధీ జాతి సమైక్యత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి ప్రాణాలు పణంగా పెట్టి త్యాగాల కుటుంబం నుండి వచ్చిన రాహుల్‌గాంధీని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలు దేశ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...:**భావి భారత ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి కేక్ కట్ చేసి పుట్టి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, రామాలయ కమిటీ ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎండి అన్వర్, రావుల మహిపాల్‌రెడ్డి, చల్ల పాపిరెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, రావుల తిరుపతిరెడ్డి, రెడ్డబోయిన కుమారస్వామి, పాలిశెట్టి భాను, రావుల నరసింహారెడ్డి, కక్కెర్ల నాగయ్య, తాళ్లూరి తిరుపతి, ఇటికాల సంజీవ, వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, జూన్ 19, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సరస్వతి మాత, మహాత్మజ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. నూతనంగా వచ్చిన 5వ తరగతి విద్యార్థులకు స్వాగతం పలికారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నెలలో ప్రతి రెండో శనివారం విద్యార్థులను కలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, సమత, శారద, కోటి, కిరణ్, రమేష్, బషీర్, కృష్ణమూర్తి, సందీప్, లక్ష్మణ్, వీరేందర్, అనిత, సునిత, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

*చెన్నారావుపేట, జూన్ 19, ప్రభాతవార్త*



విద్యార్థులు యువతీ యువకులు మత్తు పదార్థాలు అలవాటు పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏఎస్ఐ లక్ష్మణమూర్తి అన్నారు. చెన్నారావు పేటలోని సిద్ధార్థ గురుకులంలో మారకద్రవ్యాలు చెడు వ్యసనాల వంటి అంశాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఇందులో పాల్గొన్న ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ ఉంటుందన్నారు.వాటిని గుర్తిస్తే లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు.ఇలాంటి క్రమంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.వాటికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్యం కోసం వచ్చి ప్రమాదంలో పడ్డ మహిళ

-హాస్పటల్ ముందు గ్రిల్స్‌లో ఇరుక్కున్న కాలు

-వెల్డర్ సహాయంతో గ్రిల్స్‌ను తొలగించి బయటకు తీసిన పోలీసులు



*రేగొండ, జూన్ 19, ప్రభాతవార్త*

వైద్యం కోసం వచ్చి ఓ మహిళ ప్రమాదంలో పడింది. ఈసంఘటన బుధవారం సాయంత్రం రేగొండ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే..మండలంలోని గూడపల్లి గ్రామానికి చెందిన దారంపోతు వనమ్మ అనే మహిళ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. అప్పటికి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఎవరు లేకపోవడంతో తిరిగి వెళుతున్న క్రమంలో గేటు వద్ద ఉన్న గ్రిల్స్‌లో మహిళా ఎడమ కాలు ఇరుక్కుంది. సుమారు గంటపాటు ప్రయత్నం చేసినప్పటికి రాకపోవడంతో అటుగా వెళుతున్న ప్రయాణికులు చూసి పోలీసులకు, వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి ఎస్సై



ఎస్.రవికుమార్ చేరుకొని వెల్డర్ సహాయంతో మహిళ కాలుని బయటకు తీశారు. మహిళలకు వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. కాగా వైద్యాధికారి, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే మహిళా ప్రమాదంలో ఇరుక్కుందని పలువురు ఆరోపిస్తున్నారు. పిహెచ్‌సీలో సమయానికి ఎవరూ ఉండడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## పాండవుల గుట్టలో గుప్తనిధుల కలకలం

-బంగారపు లంక బిందేలు దొరికినట్లు ప్రచారం

-తవ్వకాల వద్ద క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాలు

-తిరుమలగిరి గ్రామానికి చెందిన వారేనని అనుమానం

*రేగొండ, జూన్ 19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల తిరుమలగిరి గ్రామ శివారులో ఉన్న పాండవుల గుట్టల్లో గుప్తనిధులతో కలకలం రేపుతున్నాయి. పాండవుల గుట్టల్లో రెండు మూడు రోజుల క్రితం గుప్తనిధుల కోసం త్వకాలు జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. తవ్వకాలు జరిపినచోట క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శివారులో ఉన్న పాండవుల గుట్టల సమీపంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. తిరుమలగిరి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులే గుప్తనిధుల కోసం గత కొన్ని రోజులుగా పాండవుల గుట్ట వద్ద తవ్వకాలు జరుపుతన్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. నాలుగు రోజుల క్రితం పాండవులగుట్టల వద్ద క్షుద్ర పూజలు చేసిన తవ్వకాలు జరిపి గుప్తనిధులను వెలికి తీసినట్లు గ్రామల్లో ప్రచారం జరుగుతుంది. తవ్వకాలోర్ల బంగారపు లంక బిందెలు దొరికినట్లు మండలంలోని తిరుమలగిరి, నారాయణపురం, జూబ్లీ నగర్, జగ్గయ్యపేట, వెంకటేశర్లపల్లి గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. పాండవుల గుట్టలో పెద్ద ఎత్తున గుప్త నిధులు ఉన్నట్లు గతంలో కూడా తవ్వకాలు జరిపినట్లు సమాచారం. ప్రతి ఏటా కొంతమంది వ్యక్తులు గుట్టల్లో తవ్వకాలు జరిపి గుప్త నిధులను కొల్లగొడుతున్నట్లు చర్చించుకుంటున్నారు. అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి గుప్తనిధులను తవ్విన వ్యక్తులను గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



## చిట్యాలలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*చిట్యాల, జూన్ 19, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లంకొండ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిసిసి సభ్యుడు డబ్బేట రమేష్, మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రతిపక్ష హోదాలో పనిచేసి ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జూడో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్న మహా నాయకుడు అని, ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మద్, యూత్ ప్రధాన కార్యదర్శి గోపగాని శివ, జిల్లా మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, చిలుముల రాజమౌళి, అల్లం రాజు, బుర్ర మల్లేష్ గౌడ్, ఖ్యాత మార్కండేయ, రంపీస రవీందర్, ఆరెపల్లి నరసింహ రాములు, చనిగరం మహేష్, ఉయ్యాల రమేష్, సరిగోమ్ముల సదయ్య, నరసయ్య, శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త- సుబేదారి:*

వర్దన్నపేట నియోజకవర్గం 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలను గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అద్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ హాజరైనారు.అనంతరం కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతరమేష్ గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, దూలం పరమేష్ గౌడ్, రుద్రోజు మణింద్రనాథ్, చిలువేరు శ్యామ్, పింగిలి అశోక్ రెడ్డి, తుపాకుల దశరథం, నలుబాల దామోదర్, యూత్ నాయకులు బూర్ల శ్రీను, మోరె అనిల్, పల్లకొండ విజయ్ సూర్య, భూక్యా రామకృష్ణ, ఇమ్మడి సుందర్, ఇమ్మడి రాజీవ్, దేవునూరి కొషోర్, చిట్యాల విజయ్, దుర్గేష్, భూక్యా రవి పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొన్న ద్విచక్ర వాహనం

-స్పందించిన ట్రైని ఐపీఎస్‌లు

-108, 100కు ఫోన్ చేసిన ట్రైనీ ఐపీఎస్‌ల బృందం

-క్షతగాత్రులను 108 లో ములుగు ఆసుపత్రికి తరలింపు

*గణపురం, జూన్ 19, ప్రభాతవార్త*



రోడ్డుపై నుండి నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలోని కొత్తపల్లి శివారులో చోటుచేసుకుంది. స్థానికుల వివకాల మేరకు..బీహార్ నుండి మేస్త్రీ కూలిగా ఉపాధి కోసం వచ్చిన కూలీలు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనంపై గణపురం నుండి బుద్దారం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు వెనుక నుండి వ్యక్తిని ఢీకొట్టడంతో బీహార్ కు చెందిన డోలాషా కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన క్షణంలోని భూపాలపల్లి నుండి ములుగు వైపు వెళ్తున్న ట్రైన్ ఐపీఎస్ ల బృందం వెంటనే స్పందించి గాయాలైన వారి వివరాలు తెలుసుకొని 108, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, గాయాలైనటువంటి క్షతగాత్రులను 108 వాహనంలో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

-హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*గణపురం, జూన్ 19, ప్రభాతవార్త*



కాంగ్రెస్ నేత రాయబరేలి ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...కోపం, ద్వేషం, కన్నీళ్లకు వ్యతిరేకంగా నిలబడ్డ నేత రాహుల్ గాంధీ అని ప్రజాస్వామ్య, పరిరక్షణకు పోరాడిన వ్యక్తి అని, రాజ్యాంగ పరిరక్షణక రాహుల్ గాంధీ పోరాడిన వ్యక్తి అని అన్నారు. సుదీర్ఘమైన ఆరోగ్యకరమైన, సంతోష జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, జిల్లా నాయకలు అప్పం కిషన్ పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటపోతులు శివశంకర్ గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, ఆరుమూల ఎల్ల స్వామి, జిల్లా నాయకులు భువన సుందర్, కిరణ్, సమీర్, నాయకులు మండల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే వ్యాదులు దూరం

మరిపెడ,జూన్19,ప్రభాతవార్త



ప్రజలకు ఆరోగ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం వలన సర్వ రోగాలను నయం చేసుకోవచ్చని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. బుధవారం మరిపెడ మండలకేంద్రంలో స్థానిక పిహెచ్‌సిలో వైద్యసిబ్బందికి సికిల్‌సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్‌సెల్ అనిమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషిచేస్తున్నాయన్నారు. సికిల్‌సెల్ అనిమియా అనేది ఒక వంశ్యాగత రక్త రుగ్మత అని సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రరక్తకణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయన్నారు. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుండడంతో కొంతమందిలో జన్మసంబంద మార్పుల వల్ల ఎర్రరక్తకణాలు కొడవలి ఆకారంలో మార్పుచెందుతాయన్నారు. సాధారణ రక్తకణాల జీవితకాలం 120రోజులైతే సికిల్ సెల్ రక్తకణాల జీవితకాలం 20-25రోజులు మాత్రమే అని అందువల్ల వీరికి తరుచుగా రక్తం తగ్గి కామెర్లు, కీళ్ల దగ్గర, చాతిదగ్గర, నడుమువద్ద తీవ్రమైన నోప్పులు ఉండడం, కీళ్లవాపు వయసులో పెరుగుదల జాప్యం తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. మరిపెడ మండలంలో సికిల్‌సెల్ స్క్రీనింగ్ 40సంవత్సరాల లోపు వయసు ఉన్నవారికి చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శాంతకుమారి, సూపర్‌వైజర్‌లు సుదర్శన్, వెంకటేశ్వర్లు, బాలాజీ, ల్యాబ్ అనిత, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

మరిపెడ,జూన్19,ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందజేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నాడు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెరిగిన జీవన ప్రమాణస్థాయిని దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబం కనీస అవసరాలు తీరడానికి 26వేలు అందజేయాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె గత సంవత్సర కాలంగా ఇవ్వడం లేదని పిఫ్ బకాయి ఉందని అన్నారు. ఈఎస్ఐ సౌకర్యం లేక కార్మికుల కుటుంబాలు అనారోగ్యం పాలైతే ప్రైవేట్ హాస్పిటల్‌లో లక్షల్లో ఖర్చుచేస్తూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలం సీజన్‌లో ప్రతి కార్మికుడు రైన్‌కోట్ ఇతర రక్షణ పరికరాలను వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. స్పందించిన మేనేజర్ సంపత్‌కుమార్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, రామ్‌లాల్, ఉప్పలయ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల లక్ష్మయ్య ఆశయాలు కొనసాగించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్19,ప్రభాతవార్త

ఆదర్శ కమ్యూనిస్టు ఆకుల లక్ష్మయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. బుధవారం లక్ష్మయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపియం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మానుకోట తాలూకాలో సిపియం పార్టీ అభివృద్ధికి తన ఇల్లే పార్టీ కార్యాలయంగా మార్చి పార్టీని విస్తరింపజేశారని కొనియాడారు. తన జీవితాన్ని పార్టీకి అంకితం చేసిన మహనీయుడన్నారు. అతని ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభలో అల్వాల వీరయ్య, కుర్ర మహేష్, సమ్మెట రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, హరినాయక్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, యాకయ్య, రాజు, నాగన్న, లక్ష్మణ్, ప్రకాష్, కిరణ్‌కుమార్, వెంకన్న, శ్యామ్, వెంకటాద్రి, శ్రీనివాస్, మామోజినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నతండ్రే కాలయముడు

**-కూతుర్ని చంపిన తండ్రి**

మరిపెడ,జూన్19,ప్రభాతవార్త



కన్న తండ్రి తన కొర్కె తీర్చలేదని కూతుర్ని కడతేర్చిన విషాధకర సంఘటన హైద్రాబాద్‌లోని మియాపూర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎల్లంపేట శివారు లక్ష్మాతండాకు చెందిన బానోత్ నరేష్ కుటుంబం బ్రతుకుదెరువు కోసం హైద్రాబాద్‌లోని మియాపూర్‌కు వెళ్లారు. వెళ్లిన 15రోజుల తర్వాత నరేష్ పోర్న్ వీడియోలకు అలవాటు పడి తన కూతుర్ని తన కోర్కె తీర్చాలని అనడంతో విస్తుపోయిన కూతురు వసంత అమ్మకు చెప్తానని బెదిరించడంతో వారు నివాసం ఉంటున్న మియాపూర్‌లోని నడిగడ్డతండా సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లి హత్య చేశాడు. పోలీసులకు పిర్యాదు చేయడంతో వారు విచారణ ప్రారంభించారు. నాలుగు బృందాలతో సీసీటివి పుటేజిని పరిశీలించిన పోలీసులు నిందితుడు తండ్రి నరేష్ అని గుర్తించి అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలి: సోల్తి సారయ్యగౌడ్

నర్సంపేట, జూన్ 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీ కులస్తులకు 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించి చట్టబద్దత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి సోల్తిసారయ్యగౌడ్ అన్నారు. బుదవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న బీసీ కులాలకు 70 సంవత్సరాల నుంచి అన్యాయానికి గురవుతున్నాయని రాజకీయ పార్టీలు, బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించుకుంటున్నారే తప్పా పదవులు కల్పించడం లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే రాష్ట్రంలో కుల గణన చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాలీలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ నిర్మూళన చేపట్టాలన్నారు. నీట్ పరీక్ష నిర్వాహణ రాష్ట్రాలు నిర్వహించే విధంగా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలన్నారు. నీట్ పేపర్ సైతం ఒక్కొక్కరి దగ్గర 30 లక్షలు తీసుకొని లీక్ చేయడం దురదృష్టకరమన్నారు. బీసీలను ఆర్థికంగా ఆదుకోవడం కోసం ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. బీసీలంతా మేమెంతో మాకంత వాట అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. బీసీ కులల సంక్షేమమే ద్యేయంగా సమస్యల సాధన కోసం నర్సంపేట నుంచి ఉద్యమం చేపడుతామన్నారు. ఇందుకోసం త్వరలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆరు మండలాల నుంచి బీసీ కులస్తులను తరళించి భారీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు సారయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేషం, సోల్తి అనిల్, సోల్తి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్19,ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ అధినేత, కాంగ్రెస్ ఎం.పి రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా బుధవారం టిపిసిసి ఓబిసి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ అని కొనియాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే రానున్న రోజుల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావాలనాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివయాదవ్, చిరంజీవి, హన్మంతు, సోమన్న, రాజమ్మ, స్వరూప, యాకన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

కురవి,జూన్19,ప్రభాతవార్త



కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ల ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ దేశాభివృద్ధి రాహుల్‌గాంధీతో సాద్యమన్నారు. యువత రాబోయే తరానికి రాహుల్ ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రకుమార్, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, రజినికాంత్, అవిరె మోహన్‌రావు, జనార్ధన్‌రెడ్డి, రామునాయక్, గణేష్, వీరన్న, రాజునాయక్, సతీష్, వీరన్న, రవికుమార్, లక్ష్మణ్, వీరభద్రం, లక్ష్మయ్య, వీరన్న, విశ్వనాథం, కృష్ణమూర్తి, సుకిందర్‌రెడ్డి, భద్రయ్య, వీరయ్య, ఆనందం, శ్రీధర్, వినోద్, రవీందర్, యాకరాజు, ఉమేష్, అశోక్, శ్రీనివాస్, వినోద్‌కుమార్, వీరన్న, ఉప్పలయ్య, రాజు, వెంకన్న, లింగన్న, నవీన్, విగ్నేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్‌నాయకుల పరామర్శ

చిల్పూర్, జూన్ 19 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు బుధవారం అనారోగ్యంతో మరణించిన కందుకూరి మల్లయ్య, మూడిక కిట్టయ్య, భూక్య దుర్గయ్య కుటుంబాలను చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో మాలోతురాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు పరామర్శించారు. ఈసందర్భంగా వారికి ఆర్థికసాయం అందచేసి రైస్‌బ్యాగ్‌లు అందించారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుక



నెల్లికుదురు, జూన్ 19, ప్రభాతవార్త

నేరుగా ప్రజాసమస్యలను తెలుసుకుని సమస్యలను పరిష్కరించడానికి కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు పాదయాత్ర చేసిన యువనాయకుడు, జన జననాయకుడు రాహుల్‌గాంధీ అని వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వైస్ ఎంపిపి, డిసిసి ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన కేక్‌ను కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ యూత్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్, గంగిడి ఎల్లారెడ్డి, బాస్కరన్ నాయక్, గొట్టిముక్కుల నరేందర్, శ్రీనునాయక్, చెన్నబోయిన శ్రీను, కత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో అవగాహణ చేసుకున్న నాయకుడు, యువనేత రాహుల్‌గాంధీ అని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకను నిర్వహించి జన్మదిన కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్, బ్లాక్ కాంగ్రేస్ నాయకులు వరిపెల్లి పూర్ణచందర్, ఓబిసి మండల అధ్యక్షులు నర్సయ్య, నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, వివిద గ్రామ శాఖల అధ్యక్షులు బండపల్లి కృష్ణ, గుగులోతు యాకుబ్, మండల నాయకులు గడ్డం అరుణ్‌కుమార్, మాజీ ఎంపిటీసి గుగులోతు నరేష్, ఎండి మౌలానా, నెల్లికుదురు గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఆకుల కోంరెల్లీ, సలుగు హన్మంతు, వెంకటేశ్వర్లు, మామిడాల లోకేష్, చంద్రునాయక్, బక్కిరెడ్డి, బూతరాజు శ్రీను, గుండెబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు** ః ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని మండల కాంగ్రేస్ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణశాఖ అధ్యక్షులు సోమ రాజశేఖర్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రేస్ కార్యాలయంలో మాజీ ఏఐసిసి అధ్యక్షులు, కాంగ్రేస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం ప్రభుత్వ అస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మెన్ జీనుగ సురేందర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్రచారీ, యూత్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, యూత్ పట్టణశాఖ అధ్యక్షులు బసన బోయిన మహేష్, అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, నల్లపు రాజు, తండా రవి, బిజ్జాల అనీల్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## గురువుకు వీడ్కోలు,విద్యార్థుల బావోద్వేగం

ఇనుగుర్తి,జూన్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పిఎచ్ఎస్‌లో పిఈటిగా జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొంది గత 14సంవత్సరాలుగా సుధీర్ఘ సేవలందించిన విద్యార్థుల మనస్సులు చూరగొన్న ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు బదిలీ కావడంతో బుధవారం రీలివ్ అవుతుండగా విద్యార్థులు తండ్రిలాంటి ఉపాధ్యాయుని సేవలు గుర్తొంచి బావోద్వేగానికి గురైయ్యారు.

## బాదితుడిని పరామర్శించిన నాయకులు

దంతాలపల్లి, జూన్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మాజీ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోనెల రాములు ఇటీవల అనారోగ్యానికి గురై హన్మకొండలోని ఓ ప్రవేట్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో, మండలానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు సేను రాజేష్, కోరబోయిన గిర్వాని, మార్తా శ్రీనివాస్, మురళికృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పరమార్శించి ఆర్దిక సహాయం అందచేశారు.

## కాల్ నాయక్ తండాలో ఇల్లు నేలమట్టం

చెన్నారావుపేట, జూన్ 19, ప్రభాతవార్త



మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో ఓ ఇల్లు నేలమట్టమైనట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఓ మోస్తారు భారీ వర్షం కురిసింది. దీనికి తోడు వర్షం తోడైంది. కాగా తండాలోని జరుకుల మారునికి చెందిన ఇల్లు కూలిందన్నారు. దీంతో రూపాయలు 1,50,000 ఆస్తి నష్టం కలిగిందన్నారు. వెంటనే వారు అప్రమత్తం కావడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. కాగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నాయిని రాజేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్‌జీవోస్

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి విదేశీ పర్యటన విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా వారిని క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా నేతలు కత్తి రమేష్, రాజేష్‌ఖన్నా, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వి, శివ తదితరులు పాల్గొన్నారు.



## మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారదాదేవి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

మెట్ల బావి పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుదవారం వరంగల్ నగరంలోని 34వ డివిజన్ శివనగర్‌లోని చారిత్రాత్మక నేపథ్యం గల మెట్లబావిని పర్యటక, పురావస్తు, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మెట్లబావి పునరుద్ధరణకు చర్యలు చేపట్టుటకు గాను మెట్టబావి ప్రాంతంలో అధికారులతో కలిసి కలియ తిరుగుతూ సాంకేతికతతో సాంప్రదాయమైన పద్దతిలో చేపట్టాల్సిన నవీకరణ పనులపై ఈ సందర్భంగా కలెక్టర్ చరినంచి పునరుద్దరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో మెట్లబావి పునరుద్దరణ పనులకు 50లక్షల రైపాయలతో చేపట్టిన పనులపై ఆరా తీసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కేంద్ర, రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు మల్లునాయక్, మల్లేశం, జిడబ్ల్యూఎంసి, ఈఈ శ్రీనివాస్, డీఈవో వాసంతి, చరిత్రకారుడు అరవింద్ ఆర్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఏఐసిసి అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలు హన్మకొండ జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి కేక్‌కట్ చేసి అందరికి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సమైక్యత కోసం అసువులు బాసిన నానమ్మ ఇందిరాగాంధీ నాన్న రాజీవ్‌గాంధీ అడుగుజాడల్లో నడిచే సంకల్పం కలిగిన నేత రాహుల్ అన్నారు. దేశం కోసం తన నానమ్మని పోగొట్టుకున్నాడు. కానీ ఆ నానమ్మ నుండి వచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదన్నారు. మాజీ మేయర్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి కార్యదర్శి ఈవీ శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు విజయశ్రీ, రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, పాల్గొన్నారు.

## నట్టల ముందు పంపిణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-వైద్యాధికారి సరోజ**

చెన్నారావుపేట, జూన్ 19, ప్రభాతవార్త

గురువారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు అంగన్వాడి పాఠశాలల్లోని పిల్లలు అందరికి నట్టల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలని వైద్యాధికారి సరోజన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి జాతీయ నట్టల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నట్టలు ఉండటం వలన ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రక్తలేమితో బాదపడుతారని అన్నారు. దంతో పిల్లల ఎదుగుదల మీద చాలా ప్రభావం పడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నట్టల మందు తినిపించాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 మిల్లీ గ్రాముల మాత్ర 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ రామేల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై దాడులు

## -రూరల్ ఎస్సై దీపిక

మహబూబాబాద్,జూన్19,ప్రభాతవార్త



మండలంలోని సంద్రెళ్లగూడెం గ్రామంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక ఆధ్వర్యంలో గుడుంబస్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు 10లీటర్ల సారాయి, 30లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గుడుంబా కాచినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుడుంబా సేవించడం వలన ఆరోగ్యం క్షిణిస్తుందని వాటికి దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య

తరిగొప్పుల, జూన్ 19 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో మనస్థాపం చెందిన వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన తరిగొప్పుల మండలకేంద్రంలోని జగ్గయ్యపేటలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం జగ్గయ్యపేటకు చెందిన ఆవుల శ్యామ్ అనే వ్యక్తి కోమలను గత 17సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కోమల తన భర్తకు వేరే స్త్రీతో అక్రమ సంబంధం ఉన్నదని, తనని సరిగా చూసుకోవడం లేదని మనస్థాపం చెంది బుధవారం ఉదయం ఇంటి ఆవరణలో ఉరివేసుకోగా గమనించిన స్థానికులు కోమలను ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతిచెందిందని పోలీసులు తెలిపారు. ఆవుల శ్యామ్ వల్లనే తమ కుమార్తె చనిపోయిందని మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు.

# వర్సిటీ పరిపాలన అధికారులకు అభినందనల వెల్లువ



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీలో ఇటీవల నియమితులైన వర్శిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిమ్మ సుదర్శన్, వర్శిటీ హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్పీ రాజ్‌కుమార్‌లను బుధవారం వేర్వేరుగా వారి చాంబర్‌లలో కేయూ దూరవిద్య కేంద్రం ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కొట్టె భాస్కర్, పోలెపాక ప్రతాప్ నేతృత్వంలో పుష్పగుచ్ఛం, శాలువ అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకుల పల్లి మధు, అడ్వకేట్ బానోతు మహేందర్, నెహ్రు యువకేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, ఎస్టీఎల్సీఈ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆకునూరి సుదయ్య, డాక్టర్ తాటికాయల కుమార్, లా ఫ్యాకల్టీ డాక్టర్ ఎడ్ల ప్రభాకర్, డాక్టర్ ఎ.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్షను రద్దుచేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :




కేయూ సెకండ్ గేట్ వద్ద అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏబీఎస్ఎఫ్ కేయూ కమిటీ పక్షాన డీఎస్సీ పరీక్ష రద్దుచేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించాలని ధర్నాచేశారు. అనంతరం ఎబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో పదిసంవత్సరాలలో ఉద్యోగ నోటిఫికేసన్ విడుదల చేయకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకోవడంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఏకమై కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి కేసీఆర్ ప్రభుత్వాన్ని కూల్చివేసిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. టెట్ పరీక్ష రాసి క్వాలీఫై అయిన విద్యార్థులకు చదువుకోవడానికి తక్కువ సమయం ఉన్నందున డీఎస్సీ పరీక్ష రద్దుచేసి రాష్ట్రంలో మెగా డీఎస్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామన్నా రేవంత్‌రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యల పరిష్కరించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ వేస్తామని అక్కడి సీఎం ప్రకటించారని గుర్తుచేశారు. తెలంగాణ సీఎం కూడా స్పందించి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాని కోరారు. లేనియెడల రాష్ట్రంలో నిరుద్యోగులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎబీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి పవన్ కల్యాన్, అధ్యక్షులు దూడపాక నరేందర్, నాయకులు సంపత్, కచురు రాజు, సందీప్, సాయి, చంటి, అనిల్, నరేష్, కిరణ్; వెంకటేశ్, ప్రశాంత్, సురేష్ పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



కేయూ మొదటిగేటు వద్ద యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ 54వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలువల కార్తిక్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం పర్యటించి ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిని పర్లామెంట్లో ప్రస్తావిస్తు పాలకులకు కళ్లు తెరిపించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేసినటువంటి వ్యక్తి అన్నారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సోల్తి కిరణ్‌కుమార్, సురాసి కృష్ణ, తీగల ప్రేమ్‌కుమార్, మార్త వరుణ్‌బాబు, యూ త్‌కాంగ్రెస్‌నాయకులు మహ్మద్ మినాజ్‌హుస్సేన్, పసునూరి అరుణ్, లకావత్ గోపిచందు, ఇస్లావత్ నితిన్, వంగాల వర్షిత్, యూనివర్శిటీ విద్యార్థులు అజయ్‌కుమార్, రాకేష్, నాగరాజు, వినోద్, రాము పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పరీక్షలు నిర్వహించలేని ప్రభుత్వాలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 19 ప్రభాతవార్త :



జాతీయసాథయి రాష్ట్రస్థాయి పరీక్షలను నిర్వహించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం వలన విద్యార్థుల భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునారు శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందడం వలన 24లక్షల మంది విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని విమర్శించారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్, ర్యాంకుల కేటాయింపులో తలెత్తిన గందరగోళాన్ని ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులలో పరీక్షలపట్ల నమ్మకాన్ని కల్పించాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష విధానంపట్ల దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని ప్రాంతీయ భాషలో పరీక్షరాసే విద్యార్థులకు కూడా న్యాయం చేయాలని, వివిధ రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కూడా పోటీ పరీక్షలను నిర్వహించడంలో వైఫల్యం చెందడం వలన విద్యార్థులు, నిరుద్యోగులు పెద్దఎత్తున నష్టపోతున్నారని, పరీక్షలు నిర్వహించలేని ఉపాధి ఉద్యోగాలు కల్పించలేని ప్రభుత్వాల వలన విద్యార్తులు యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ప్రభుత్వ పాఠశ్శాలలో వివిద వసతులు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, ఇతర పనులు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేసిన పనులకు వెంటనే చెల్లింపులు కొరకు చర్యతు తీసుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని హరిచంద్రనాయక్‌తండా, అర్వపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తి చేసిన పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు నాణ్యతను పరిశీలించి చెల్లింపుల కొరకు బిల్లును సమర్ధించాలని అన్నారు. మండలంలోని విద్యార్థులకు ఏకరూప దుస్తూలు, టెక్స్‌బుక్స్, నోట్‌బుక్స్ పంపిణి జరిగిందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో వేధవతి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై, ఎంపిడివో ప్రవీణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

## -జిల్లా డియంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్,జూన్19,ప్రభాతవార్త

వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి కళావతిబాయి అన్నారు. ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మో హన్‌రెడ్డి, డిడి ఎర్రయ్య, ఇంచార్జ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్‌లతో కలసి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 40 సంవత్సరాల వయసు లోపు వారు తప్పకుండి సికిల్‌సెల్ ఎనీమియా పరీక్ష చేయించు కోవాల న్నారు. ఈ వ్యాది సంబవిస్తే రక్తహీనత, కామెర్లు, కీళ్లనోప్పులు, చేతుల, కాళ్ల వాపు, పెరుగుదల లోపం, దృష్టిలోపం, తరుచుగా ఇన్‌ఫెక్షన్లు రావడం ఈ వ్యాది లక్షణాలన్నారు. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ వైద్యున్ని సంప్రదించి సికిల్‌సెల్ అనీమియా పరీక్ష చేయించుకొని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. సికిల్‌సెల్ ఉన్న వారిలో రక్తకణంలోని ఒక జన్యువు సికిల్‌సెల్‌గాను, ఒకటి మామూలుగా ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్‌సెల్ క్యారియర్లు అంటారన్నారు. నూతన వివాహం చేసుకోబోయే దంపతులకు వ్యాది ఉంటే వారికి పుట్టబోయే పిల్లలకు కూడా వ్యాది




లక్షణాలు ఉంటా యన్నారు. సాధారణంగా రక్తకణాల జీవితకాలం 120రోజులైతే సికిల్‌సెల్ రక్తకణాల జీవితకాలం 20-25రోజులు మాత్ర మేనని ఇవి నశించిపోయే అంత వేగంగా ఎర్రరక్తకణాలు ఉత్పత్తి కాక పోవడంతో ఈ వ్యాది ఉన్న వారు రక్తహీనతకు గురవుతారన్నారు. తెలంగాణ లో 14జిల్లాల్లో సికిల్‌సెల్ ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం కొనసాగు తుంద న్నారు. డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఎన్‌సివిబిడిసి సత్యవతి, ఎటిడిఓ కె.విజయ, జిసిడి కృష్ణార్జు నరావు, సిహెచ్‌వో మహేం దర్‌రెడ్డి, డిపిహెచ్‌ఎన్‌వో కావేటి మంగమ్మ, పురుషోత్తం, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

మొదటి పేజి తరువాయి :

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, శాఖాపరమైన కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వైద్యులు, సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం జిల్లాలోని పసరమడ్ల గ్రామపంచాయతీ పరిధిలోగల చంపక్‌హిల్స్ మాతా శిశు ఆరోగ్యకేంద్రంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది హాజరు రిజిష్టర్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అలాగే ఓపీ బ్లాక్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వార్డులు, ప్రసూతి గదులను, లేబర్ వార్డు,ఓబీయూ యూనిట్లను పర్యవేక్షించి ఆస్పత్రివైద్యులు, సిబ్బందితో సమావేశమై సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు నిర్లక్ష్య ధోరణిని వీడాలని, పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతీరోజు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని, సిబ్బంది ఎటువంటి అలసత్వం వహించరాదని, పేషెంట్లు గంటల తరబడి క్యూలో వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా ఆన్‌లైన్ ద్వారా ఓపీ సేవలను మరింతగా పెంచి అందించాలని, పేషెంట్లకు సక్రమంగా వైద్యాన్ని అందించాలని, రక్తనమూనాలను సరైన విధంగా, అధికసంఖ్యలో సేకరించాలని, వైద్యశాలలో ఔషధాలు, ఇంజ ఓన్‌లు, గ్లూకోజ్ బాటిల్స్, కావాల్సిన తదితర స్కానింగ్ సామాగ్రి సరిపడా అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మాతా శిశు సంరక్షణపట్ల నిర్లక్ష్యం వహించకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అలాగే రిజిస్టర్లలో వైద్యులు, సిబ్బంది ఫోన్ నంబర్లతో సహా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్‌సరఫరా జరిగేలా తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, శుచికరమైన తాగునీరు, ఇతర మౌళిక సదు పాయాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని, ఆస్పత్రిలోపల ఆవరణ పరి



శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పేషెంట్ అటెండర్‌లకు సరిపడ కుర్చీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరో గ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గర్బిణీ స్త్రీల ప్రసవాలపై ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. అనంతరం మెడికల్ కాలేజీని సంద ర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అన్ని డిపార్ట్మెంట్ల తరగతి గదు లను తనిఖీచేసి మౌళిక వసతలను కల్పించాలని, ప్రయోగశాలలో సరిపడా ప్రయోగ సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రిన్సిపాల్‌కు సూచించారు. అదేవిధంగా కోర్టు సమీపంలోగల నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, హాస్టల్ నిర్మాణ పనులను పర్య వేక్షించారు. ఈసందర్భంగా నాణ్యతతో బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా హాస్టల్ నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆయన వెంట ఎంసీహెచ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరధ ఇంటింటి సర్వే సకాలంలో పూర్తి చేయాలి

## -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ ప్రభాతవార్త:

జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు. బుధవారం వరంగల్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్‌ల సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగరీథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ్రతీ ఆపరేటర్ రోజుకు 25 నుండి 50 వరకు అప్లికేషన్లు పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వెంకట రమణ రెడ్డి, ఎంపీఓలు, ఎంపీడీవోలు, డిఎల్‌పీఓ



తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన రాజమహేంద్ర నాయక్

వరంగల్, ప్రభాతవార్త:

వరంగల్ పోలీస్ కమీషనరేట్ వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ 2010 గ్రూప్ 1 అధికారి హోదాలో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రాజ మహేంద్ర నాయక్ వరంగల్ పోలీస్ కమీష నరేట్ సిసిఎస్ ఏసీపీగాను అలాగే ములుగు, మహబూబాబాద్ డిఎస్పీగా పనిచేసి అదనపు ఎస్పీ పదోన్నతిపై భూపా లపల్లి జిల్లా వెళ్లారు. అక్కడి నుండి ఎస్పీగా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా పనిచేసారు.



# అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాం అంద జేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమాం సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరును క్రమంతప్పకుండా నమోదు చేయాలన్నారు. పిల్లల ఎత్తు, పెరుగుదల, శారీరక, మానసిక ఎదుగు దలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ యాక్టివిటిస్‌లో పిల్లల ఆటపాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రొత్సహించా లన్నారు. కేంద్రాల్లో పంపిణీ చేసే కొడిగ్రుడ్లు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. సామ్, మామ్ పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణతో కూడిన పౌష్టికాహారాన్ని అందిం చాలని సూచించారు. ఎక్కడా కూడా నిర్లక్ష్యం వహించరాదని ప్రతి అంగ న్వాడి కేంద్రంలో తనిఖీలు నిర్వహించాలని, అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సిడిపివోలు, అంగన్వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# మానుకోటను గుడుంబా రహిత జిల్లాగా మార్చాలి

## -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

మహబూబాబాద్,జూన్19,ప్రభాతవార్త



మహబూ బాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా తీర్చి దిద్దడంలో ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని జిల్లా ఎస్పి సుధీర్ రాంనా థ్‌కేకన్ అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారులు, సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ మేరకు రూ.57,200 విలువ చేసే 143లీటర్ల నాటు సారాయి, 1930లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో గుడుంబా స్థావరాలకు చోటు లేదన్నారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేస్తే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. మహమ్మారిలాంటి గుడుంబాకు అలవాటుపడి ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ఈ దాడుల్లో 12మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మీ చుట్టూప్రక్కల ఎవరైనా గుడుంబా తయారుచేసినా, విక్రయించినా అట్టి సమాచారాన్ని తమకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. ఈ దాడుల్లో టౌన్ సిఐ పెండ్యాల దేవెందర్, ఎస్సై అరుణ, వివిద పోలీస్ స్టేషన్‌ల సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు స్వదేశానికి వస్తున్న ఎమ్మెల్యే దొంతి

మొదటి పేజి తరువాయి :

నర్సంపేట, ప్రభాతవార్త

అమెరికా, కెనడా దేశాల పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేడు స్వదేశానికి తిరిగి వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు తెలిపారు. పది రోజుల క్రితం అమె రికాలోని అట్లాంటా రాష్ట్రంలో ఆట మహా సభలకు హాజరైన మాధవరెడ్డి అక్కడి నుంచి కెనడా దేశానికి పోయి ఆ దేశంలో వ్యవసాయ సాగులో మేలుకువలపై అద్యాయనం చేసి వస్తున్నట్లు తెలిపారు. నేటి ఉదయం తెల్లవారు జాము శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకొని నేరుగా హన్మకొండలోని తన నివాసానికి రాను న్నట్లు తెలిపారు. పది రోజుల విదేశీ పర్యటన విజయవంతం కావడంపై కాంగ్రెస్ వర్గాలు ఆనందాన్ని వ్యక్తం చేశాయి.

